## ఉత్సవాలకు ముస్తాబైన
# నకిరేకల్ అయ్యప్పస్వామి ఆలయం

- సుందరంగా తీర్చిదిద్దిన వైనం
- మూడు రోజులపాటు ప్రతిష్టాపన మహోత్సవాలు
- భారీగా తరలిరానున్న జనం,అతిరథమహారథులు
- ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ



8లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 29, మే 2023 | 16 పేజీలు


-పట్టించుకోని అధికార యంత్రాంగం

-జిల్లాలో నిలిచిన 49.47 కోట్ల రైతుబంధు నిధులు

వివరాలు 2 లో..




## అదునుదాటుతున్నా,
# అందని ఆర్థిక సాయం


**గుండాల ప్రభాతవార్త:** సీజన్ గడుస్తున్నా.. అదును దాటుతున్నా.. రైతు బంధు సాయం అర్థాంతరంగా అయిపోయింది. ఆరునెలలు గడిచిపోతున్నా యాసంగి సీజన్‌లో రైతులకు అందాల్సిన పెట్టుబడి సాయం యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా రూ.49కోట్ల 47లక్షలు నిలిచిపోయినట్లు తెలుస్తుంది. మరో 15 రోజులు వానాకాలం సీజన్ ప్రారంభమయ్యే వాతావరణంలో ఉన్న యాసంగి సీజన్‌కి సంబంధించిన రైతుబంధు నిధులు అనేక మంది రైతులకు అందాల్సి ఉంది. ఇందులో డిసెంబర్ 20లోపు పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది జనవరి 7లోపు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాల్సిన రైతులు సుమారుగా 30,167 మంది రైతులు ఉన్నారు. వీరికి రైతుబంధు సాయం చేయాల్సి వస్తే ప్రస్తుతం జిల్లాలో ఉన్న రైతుబంధు సాయం పెట్టుబడికి అదనంగా మరో రూ.13కోట్ల41 లక్షలు రైతుల ఖాతాలో

## ఇంటింటి ప్రచారానికై
# బిజెపి సమాయాత్తం

### రేపటి నుండి నెల రోజుల పాటు కార్యక్రమాలు

### కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విజయాలే ప్రచార లక్ష్యం

**నడిగూడెం, ప్రభాతవార్త :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో బిజెపి హవా నడుస్తుంది. ఎక్కువ రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. వరుసగా రెండు సార్లు నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో బిజెపి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడంతో పాటు నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టి పక్కా ప్రణాళికతో బిజెపి ముందుకు సాగుతుంది. కేంద్రంలో పార్టీ తొమ్మిది సంవత్సరాల పాలనను పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగు పెట్టింది. ప్రధానిగా మోదీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాహసోపేతమైన నిర్ణయాలు సాధించిన విజయాలను విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం చేయాలని బిజెపి నిర్ణయించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఈ నెల 30 నుండి జూన్ 30 వరకు ప్రధాని మోదీ పాలనపై బిజెపి ఇంటింటి ప్రచారం నిర్వహించేందుకు సమాయాత్తం అవుతుంది. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలు గ్రామాల్లో ప్రజలకు వివరించి పథకాలపై అవగాహన కల్పించి బిజెపిని రాష్ట్రంలో



2లో...

## అనుమానాస్పదంగా
# లభ్యమైన డ్రోన్ కెమెరా

శాలిగౌరారం, ప్రభాతవార్త : అనుమానాస్పదంగా హెలికాప్టర్ ఆకారంలో ఉన్నటువంటి డ్రోన్ కెమెరా లభ్యమైనట్లు శాలిగౌరారం ఎస్ఐ సతీష్ తెలిపారు. ఆదివారం మండలంలోని ఆకారం గ్రామంలో రైతు వ్యవసాయ క్షేత్రంలో ఇది కంట పడడంతో పోలీసులకు సమాచారం అందజేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సతీష్ తమ సిబ్బందితో అక్కడికి చేరుకోని పరిశీలించగా ఐదు ఫీట్ల పొడవు, ఐదు ఫీట్ల వెడల్పుతో దానిపై 76 అని అంకెతో గుర్తింపు కలిగి ఉందని అదేవిధంగా సిసి కెమెరాలు ఎయిర్టెల్ సిమ్ జిపిఎస్ ట్రాకర్ చార్జింగ్ బ్యాటరీస్ దానిలో ఉన్నట్లు ఆయన తెలిపారు.



## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చారు...
# సౌకర్యాలు మరిచారు



సౌకర్యాలకు నోచని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

16లో..




# బిజెపి సమాయాత్తం

మొదటి పేజీ తరువాయి

పవర్‌లోకి తెచ్చేందుకు పార్టీ రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రతి అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఈ నెల 30 నుండి ఇంటింటి ప్రచారం నిర్వహించేందుకు బిజెపి శ్రేణులు సమాయాత్తం అవుతున్నారు. ఈ మేరకు రెండు రోజులుగా నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని స్థానాల్లో బిజెపి పోటీకి సిద్ధమవుతున్న తరుణంలో తొమ్మిది సంవత్సరాల పాలనలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలకు సంబంధించి పుస్తకాలు, కరపత్రాలు గ్రామాల్లో ప్రజలకు పంపిణీ చేయనున్నారు. జూన్ 23న పార్టీ సిద్ధాంతకర్త శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతిని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పార్టీ విజయాలను ప్రచారం చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన, ఆయుష్మాన్ భారత్, గ్రామ ఉజ్వల పథకం, పిఎం గతి శక్తి, రైల్ కిసాన్ వికాస్ యోజన, ప్రధాన మంత్రి దక్ష్ యోజన, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్, స్వచ్ఛ భారత్, స్టార్టప్ ఇండియా, ఆత్మనిర్భర్ నిధి, సహకార మిత్ర పథకం, మిషన్ కర్మయోగి, ఒకే దేశం – ఒకే రేషన్ కార్డు, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన, జీవన జ్యోతి భీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, పీఎంశ్రీ తదితర పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. దేశంలోని అర్హులైన వారందరికీ వర్తించేలా మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలందరికీ తెలియపరచాలనేది బిజెపి ప్రధాన లక్ష్యం. ఈ క్రమంలోనే నెల రోజుల పాటు ఇంటింటికి ప్రచారానికి పార్టీ శ్రేణులు సిద్ధమయ్యారు. సంక్షేమ పథకాలే కాకుండా కేంద్రంలో పలు సంస్కరణలు కూడా తీసుకువచ్చారు. రామ మందిర నిర్మాణం, ఆర్టికల్ 370, నూతన జాతీయ విద్యా విధానం, ట్రిపుల్ తలాక్ రద్దు తదితర అంశాలను కూడా పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించనున్నారు. బూత్ స్థాయి వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి, నూతన సంస్కరణలు ప్రచారం చేయాలనే సంకల్పంతో బిజెపి అడుగులు వేస్తుంది. అంతే కాకుండా ప్రచారం అనంతరం ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో బహిరంగ సభలు నిర్వహించి మోదీ తొమ్మిదేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియపర్చనున్నారు. బిజెపి చేపడుతున్న ఇంటింటి ప్రచారాన్ని పరిశీలిస్తే రాష్ట్రంలో ఎన్నికల శంఖారావం పూరించినట్లుగా అవగతం అవుతుంది. ఇప్పటికే మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బిజెపి శ్రేణులు అధికార బిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శనా స్త్రాలు సంధిస్తున్నారు. ఢీ అంటే ఢీ అని మాటల యుద్ధం కొనసాగుతుంది. బిజెపి వ్యూహం చూస్తుంటే జరగబోయే రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చేందుకు, అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు సిద్ధమవుతుంది. ఎన్నికల కదన రంగంలో సత్తా చూపేందుకు శత విధాలా కృషి చేయనుంది. పార్టీ శ్రేణులు ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.

**మహజన స ంపర్క్ అభియాన్‌ను విజయవంతం చేయాలి: వంగవీటి శ్రీనివాసరావు, రాష్ట్ర బిజెపి నాయకులు**



ఈ నెల 30 నుండి నెల రోజుల పాటు నిర్వహించే మహజన సంపర్క్ అభియాన్‌ను విజయవంతం చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలి. బూత్ స్థాయిల్లో కూడా ఈ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియజేయాలి. బూత్ స్థాయి పార్టీ కమిటీ సభ్యులు, శక్తి కేంద్ర ఇంచార్జిలు, మండల కోఆర్డినేటర్స్, మండల బిజెపి కమిటీ సభ్యులు, మండల మోర్చాల కమిటీలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి. తొమ్మిదేళ్ల మోదీ పాలనలో సాధించిన విజయాలను విస్తృతంగా ప్రచారం చేసి పార్టీని బలోపేతం చేయాలి.

# అందని ఆర్థిక సాయం

మొదటి పేజీ తరువాయి

జమ చేయాల్సి ఉంది. ఇదిలా ఉంటే వ్యవసాయ రైతాంగానికి ఆపన్న హస్తం అందించాలని, మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం అందించే రైతుబంధు సాయం యాదాద్రి భువనగిరి జిల్లాలో అర్ధాంతరంగా ఆగిపోయింది. వాస్తవంగా యాసంగి పెట్టుబడి సాయం కోసం రైతులకు ఎకరానికి రూ.5వేల చొప్పున రైతుబంధు సాయం కింద రైతులకు అందించే 10 విడత కార్యక్రమానికి డిసెంబర్ 27 నుంచి ప్రారంభించింది. ముచ్చటగా మూడు నెలలు గడుస్తున్నా యాదాద్రి భువనగిరి జిల్లాలో నేటికి 5084 మంది రైతులకు గాను సుమారుగా 26.6 కోట్ల నిధులు అందాల్సి ఉంది. వాస్తవంగా జిల్లాలో 2లక్షల 30 వేల ఎనిమిది వందల 95 మంది రైతులకు రైతుబంధు సాయం కింద సుమారుగా 288.48 కోట్ల నిధులు రైతుల ఖాతాలో జమ కావాల్సింది. జిల్లాలో ఇంకా 5804 మంది రైతులకు గాను సుమారుగా 26.06కోట్ల నిధులు రైతుల ఖాతాలో రైతుబంధు నిధులు జమ కావాల్సింది. ఇందులో గుండాల మండలంలో 153 మంది రైతులకు గాను 80 లక్షల 93 వేల 254, అడ్డగూడూరు మండలంలో 114 మంది రైతులు గాను, రూ.57 లక్షల 18 వేల 923, ఆలేరు మండలంలో 206 మంది రైతులకుగాను రూ.1,37,75,047, ఆత్మకూర్(ఎం) మండలంలో 166 రైతులకుగాను రూ.1,07,28,104, మోత్కూర్ మండలంలో 169 రైతుల గాను రూ.1,18,19,138, భూదాన్ పోచంపల్లి మండలంలో 236 మంది రైతులకు గాను రూ.1,64,96,872, భువనగిరి మండలంలో 1184 మంది రైతులకుగాను రూ.3,74,85,264, బీబీ నగర్ మండలంలో 201 మంది రైతులకుగాను రూ.1,30,07,667, చౌటుప్పల్ మండలంలో 635 మంది రైతులకుగాను రూ.2,35,09,178, నారాయణపురం మండలంలో 142 మంది రైతులకుగాను రూ.07, 14,335, రామన్నపేట మండలంలో 284 మంది రైతులకుగాను 1,77,35,477, వలిగొండ మండలంలో 419 మంది రైతులకుగాను 2,62,37,341, బొమ్మలరామరం మండలంలో 258 మంది రైతులకు గాను రూ.1,67,22,874, మోటకొండూర్ మండలంలో 229 మంది రైతులకు గాను రూ.1,37,11,128, రాజాపేట మండలంలో 264 మంది రైతులకు గాను రూ.1,76,16,897, తుర్కపల్లి మండలంలో 204 మంది రైతులకు గాను రూ.1,20,10,159, యాదగిరిగుట్ట మండలంలో 220 మంది రైతులకు గాను రూ.1,17,43,860 రైతుబంధు సాయం కింద యాదాద్రి భువనగిరి జిల్లాలో జమ కావాల్సింది ఉంది.

# దివ్యాంగులకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత**

**నవతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్**



**వరంగల్ ప్రభాతవార్త మే 28:** దివ్యాంగుల అవసరాల నిమిత్తం గ్రేటర్ వరంగల్‌లో ప్రత్యేక కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేయాలని నవతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ అధ్యక్షతన దివ్యాంగుల కోసం ప్రతి నెల చివరి శనివారం ఏర్పాటు చేసిన గ్రీవెన్‌సెల్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా అజీమ్ మాట్లాడుతూ దివ్యాంగులు సమావేశాలు లేదా ఇతరత్రా అవసరాలకోసం గ్రేటర్ వరంగల్‌లో కమ్యూనిటీ హాల్ కోసం ప్రభుత్వ స్థలం కెటాయించి నిర్మించాలని అన్నారు. నిలువ నీడ సరిగా లేని కొందరు దివ్యాంగులు అద్దె ఇండ్లల్లో ఉండే దివ్యాంగులు కాలం చేస్తే వారికి ఉండడానికి సరైన చోటు లేదని కలెక్టర్ పెద్ద మనుసుతో ఆలోచించి కమ్యూనిటీ భవణం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం తీసుకున్న కలెక్టర్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, జిల్లా కార్యదర్శి అంబటి రాజేందర్, జిల్లా కోశాధికారి గై.సతీష్, సభ్యులు అశోక్, శ్రీధర్, సాదిక్, షబ్బీర్, బత్తిని రాజు తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో సీఎం కప్‌కు ఎంపికైన క్రీడాకారులను

**అభినందించిన మేయర్**

**- 9మంది క్రీడాకారులకు రాకెట్లు అందజేసిన మేయర్**



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ జిల్లా స్థాయిలో జరిగిన సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయిలో సీఎం కప్‌కు ఎంపికైన క్రీడాకారులను మేయర్ గుండు సుధారాణి అభినందించారు. ఆదివారం జెఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో బాడ్మింటన్‌లో శిక్షణ పొంది రాష్ట్రస్థాయిలో ఎంపికైన వరంగల్ జిల్లా నుండి ఏడుగురు హనుమకొండ జిల్లా నుండి ఇద్దరు మొత్తం 9మంది క్రీడాకారులను అభినందిస్తూ ప్రోత్సహకంగా మేయర్ రాకెట్లు(బ్యాడ్మింటన్ బ్యాట్లను) అందజేశారు. సోమవారం నుండి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ కోచ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కల్సిన మున్సిపల్ కమీషనర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమీషనర్గా ఇటీవల నియమితులైన రిజ్వాన్ బాషాషేక్ ఆదివారం రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే రాజయ్యతో తోటిపూర్వ విద్యార్థుల సమావేశం

**స్టేషన్‌ఘన్‌పూర్, మే28 ప్రభాతవార్త :** డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజయ్యతో శివునిపల్లి ప్రభుత్వ బాలుర హైస్కూల్‌కు సంబంధించిన ఎమ్మెల్యేతోటి పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షులు జొన్నల రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు యంజాల ప్రభాకర్, సెక్రటరీ ఎండి.ఖాజామోయినుద్దీన్ ఆదివారం

ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈసందర్భంగా శివునిపల్లి ప్రభుత్వ బాలుర హైస్కూల్‌కు సంబంధించి 1973నుంచి 2023వరకు 50సంవత్సరాల పూర్వ విద్యార్థులతోరానున్న రోజులలో ఒక గొప్ప సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే ఒకే పాఠశాలలో చదివి 50సంవత్సరాలు గడిచిన పూర్వ విద్యార్థులతో పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ద్వారా చేపట్టే ఇతర సేవా కార్యక్రమాల గురించి తోటి పూర్వ విద్యార్థి రాజయ్యతో సమావేశమై సమాలోచనలు చేయడం జరిగింది.

## సురగాని వెంకటేశ్వర్లు మృతి భాదాకరం

*మునగాల, మే 28 ప్రభాతవార్త*



సురగాని వెంకటేశ్వర్లు మృతి భాదాకరమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సురగాని రాంబాబుగౌడ్ తండ్రి వెంకటేశ్వర్లు ఇటీవల కాలంలో మృతి చెందగా ఎమ్మెల్యే వారి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, మాజీ జడ్పీటీసి కోల ఉపేందర్, సొసైటీ చైర్మన్ తొగరు సీతారాములు, మాజీ ఎంపిటిసి వీరారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు లింగయ్య యాదవ్, నాగిరెడ్డి, ఎల్‌పి రామయ్య, దొంగరి శ్రీనివాస్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు పాషా, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు

*కోదాడ టౌన్, మే 28 ప్రభాతవార్త*



ఎన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజకీయాలకు వన్నె తెచ్చిన మహనీయుడని, బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో పెద్ద పీట వేసి కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడిన యోధుడని, సినీ రంగం, రాజకీయ రంగంలో తనదైన శైలిలో ప్రజల ఆదరాభిమానాలు పొందడంతో పాటు రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో తెలుగు ప్రజలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంబూరి సూర్యం, మండల కన్వీనర్ పిట్టల శోభన్‌బాబు, వేమూరి సురేష్, ముత్తవరపు కోటేశ్వరరావు, ఏటుకూరి సురేష్, రేవంత్‌రెడ్డి, షేక్ బాబా, కొత్తా రాంబాబు, ఈవిఆర్ చౌదరి, చల్లా బాబు, జనార్ధన్‌రెడ్డి, దామరచర్ల వీరప్రసాద్, చావా హరి, నర్రా రమేష్, హన్మంతరావు, వనపర్తి నాగేశ్వరరావు, బత్తిని రవి, కోటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి దేవాలయానికి విరాళం అందించిన కందుల మధు

*కోదాడ రూరల్, మే 28 ప్రభాతవార్త*



పట్టణ పరిధిలో గల కొమరబండ శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి దేవాలయానికి ఓయు జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు కందుల మధు రూ. 30 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పది కాలాల పాటు చల్లగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్, గ్రామ పెద్దలు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ పిలుపుతోనే తాను రాజకీయాల్లోకి వచ్చా

*కోదాడ రూరల్, మే 28 ప్రభాతవార్త*



సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన తనకు 1985లో ప్రత్యేకంగా పిలిచి కోదాడ నుండి సీటు వచ్చి తనను రాజకీయాల్లోకి ఆహ్వా నించిన మహానుభావుడు ఎన్‌టిఆర్ అని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. ఆదివారం ఎన్‌టిఆర్ శతజయంతి సందర్భంగా మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎన్‌టిఆర్ నాడు కల్పించిన అవకాశం తోనే తను రాజకీయాల్లోకి వచ్చి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఈ స్థాయికి ఎదిగి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కింద న్నారు. నాలాంటి ఎందరికో రాజకీయాల్లో అవకాశం కల్పించిన గొప్ప మహనీయుడు ఎన్‌టిఆర్ అని ఈ సందర్భంగా వారిని స్మరించారు. రాజకీయాలకు వన్నె తెచ్చిన మహనీయుడని, మహిళల్లో రాజకీయ చైతన్యం తెచ్చి బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో పెద్దపీట వేసి సినీ, రాజకీయ రంగంలో తనదైన శైలిలో ప్రజల మన్ననలు పొందిన మహా నీయుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ముంద్రా రంగారావు, మేకల ప్రతాప్, ము ంద్రా గోపి, నారాయణ, నాగార్జున, బెంజిమెన్, ఈదర వెంకటేశ్వర్లు, యరమాల నాగార్జున, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు

*కోదాడ టౌన్, మే 28 ప్రభాతవార్త*



ఎన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి కాకతీయ సేవా సమితి సభ్యులు ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్‌టిఆర్ అభిమానుల మధ్య భారీ కేక్‌ను కట్ చేసి నినాదాలు చేశారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేసి పట్టణంలో ర్యాలీగా తరలివెళ్లి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేశారు. ఈ సందర ్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే పార్టీకి అధికారంలోకి తీసుకువచ్చి పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించిన గొప్ప మహోన్నత వ్యక్తి ఎన్‌టిఆర్ అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని చాటి చెప్పి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు అని తెలుగు జాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వర్లు, రావెళ్ల సీతారామయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, బత్తినేని హను మంతరావు, పోటు రంగారావు, జగన్మోహన్‌రావు, గంట సత్యనారాయణ, డాక్టర్ బోస్, కర్రి సుబ్బారావు, కాకర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*కోదాడ రూరల్, మే 28 ప్రభాతవార్త*



పట్టణ పరిధిలోని తమ్మరబండపాలెం ఉన్నత పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత స్మృతులను స్మరించుకుంటూ గురువులను ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మీకు విద్య నేర్పిన మేము ఎప్పటికీ ఉపాధ్యాయులుగానే ఉంటామని మా దగ్గర విద్య నేర్చుకున్న విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, ఉన్నత స్థాయి వ్యక్తులుగా ఎదుగుతారన్నారు. ఎంత ఎత్తు ఎదిగినా ఉన్నత స్థాయిలో ఉన్నా గురువులను మరవకుండా ఇలా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి ఈ సందర్భంగా గురువులను సన్మానించుకోవడం భారతీయ విద్యార్థుల సాంప్రదాయని తెలిపారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర ్భంగా పూర్వ విద్యార్థులు పాల్గొని గత స్మృతులను స్మరించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీతారామయ్య, శ్యాంసుందర్, ధనలక్ష్మి, వసంత, వెంకటేశ్వర్లు, బాలేమియా, రామారావు, సంగమేశ్వర, వేనేపల్లి శ్రీను, వెంకటేశ్వర్లు, పూర ్వ విద్యార్థులు వేముల సైదులు, రామలింగాచారి, శ్రీను, వీరబాబు, అల్వాల వెంకట్, రాధాకృష్ణ, స్వామి, జానిపాషా, గోరే, డాక్టర్ శ్రీను, పూర్ణచందర్‌రావు, జగదీష్, ఇస్మాయిల్, శంకర్, జానకి, సుజాత, లక్ష్మి, నాగమణి, రాధిక, కల్పన, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపిల నూతన కమిటీ ఎన్నిక

*మునగాల, మే 28 ప్రభాతవార్త*



రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ మండల నూతన కమిటీని ఆదివారం స్థానిక పబ్లిక్ స్కూల్‌లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎరుకల శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిరందాసు ఉపేంద్రచారి, కోశాధికారి సిహెచ్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్‌కె ఖాదర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పొనుగోటి భుజంగరావు, ప్రధాన కార్యదర్శి వెంకన్నగౌడ్, క్రమ శిక్షణ సంఘం అధ్యక్షుడు ఎస్పీ వెంకటప్పయ్య, తాళ్లపల్లి భాస్కర్, నాగ రాజు, రవిబాబు, లేల లింగయ్య, వెంకటప్పయ్య, చారి, రజనీకాంత్, లా లు, జగత్‌పాషా, జానీ, వివిధ గ్రామాల నుండి ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*మునగాల, మే 28 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1981-82 విద్యా సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్ ్థల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాటి గురువులు తమకు విద్య, క్రమశిక్షణ నేర్పించడంతోనే తాము పలు రంగాల్లో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడినట్లు తెలిపారు. నేర్చుకున్న విద్య జీవిత కాలం ఉపయోగ పడుతుందన్నారు. ఆనాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

*మునగాల, మే 28 ప్రభాతవార్త*

దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని ముకు ందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్దాశ్రమంలో సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో వృద్దులు, మానసిక వికలాంగులు, అనాథలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ముందుగా మండల పరిధిలోని నర్సింహా పురం గ్రామంలో వేమూరి సత్యనారాయణ, బొమ్మ చిన్న వెంకన్న, కారింగుల సైదులుతో కలిసి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారకరామారావు తెలుగు జాతి ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేసి ఎన్నో సంస్కరణలకు ఆజ్యం పోసిన ఆధ్యుడని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అంద జేసిన మహనీయుడు అని కొనియాడారు. నందమూరి తారకరామారావు



జీవితం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నరాల రుక్మారావు, అల్లి చిన్నరామయ్య, చెరువుపల్లి లింగయ్య, బారి లక్ష్మయ్య, తోకల లక్ష్మయ్య, వీరబోయిన వెంకన్న, వీరస్వామి, నారయ్య, అల్లి చిన్న, అల్లి వెంకయ్య, రామకృష్ణ, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

*చౌటుప్పల్, మే 28 ప్రభాతవార్త*



టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలను ఆదివారం దండుమల్కాపురం 6వ వార్డు సభ్యులు దేప శ్యామ్‌సుందర్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాల్లు అర్పించారు. ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వేడుకల్లో నందమూరి అభిమానులు బుర్ర ముత్యాలు, పబ్బు శ్రీనివాస్, దౌడి వెంకటేశం, చామట్ల భిక్షపతి, జింక ముత్యం, పటేల్ వెంకట్‌రెడ్డి, సాధిక్, సిలివేరు భిక్షపతి, మల్కాజిగిరి మల్లేశం, ఎండబెట్ల మహేష్, చందుపట్ల సాయినేత, బుర్ర విజయ్, గుండ్ల లింగస్వామి, అప్పిసు లింగస్వామి తదితరులున్నారు.

## మండలంలో ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

*నడిగూడెం, మే 28 ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలను మండలంలోని కాగిత రామచంద్రాపురం, నడిగూడెం, బృందావనపురం, తెల్లబెల్లి గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు మాట్లాడుతూ బలహీనవర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్‌టిఆర్‌కు దక్కుతుందన్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించింది టిడిపి ప్రభుత్వమేనన్నారు. ముఖ్య మంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఎన్‌టిఆర్ చేసిన కృషి ఎనలేని దన్నారు. ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. పార్టీ జెండాను



ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. బృందావనపురంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొంతగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె జహీర్, రఫీ, సతీష్‌రెడ్డి, స్టాలిన్, రాములు, రామకృష్ణ, వెంకన్న, రబాని, లింగయ్య, మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, మే 28 ప్రభాతవార్త*



తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు శత జయంతి వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఆయన తెలుగు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. జన్మదిన కేక్ కట్ చేశారు. మిఠాయి, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర ్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి వారికి నీతి, నిజాయితీగా పాలన అందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటరీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముత్యాల విజయ్‌కుమార్, నాయకులు వలిగొండ మాధవులు, వావిళ్ల సత్తయ్య, సామ రాంరెడ్డి, నీళ్ల జంగయ్య, మొగుదాల రాములు, దంటిక ఎట్టయ్య తదితరులున్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘ నాయకులపై దాడి అమానుషం

*నడిగూడెం, మే 28 ప్రభాతవార్త*



మోతె మండలం విభళాపురం, అప్పన్నగూడెం గ్రామాల్లో అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులపై మోతె ఎస్ఐ దాడికి పాల్పడడం అమానుషమని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సంఘం మండల సమావేశంలో ఆయన మాటా ్లడారు. ఎస్ఐ చర్యను తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిపై ఎస్ఐ విచక్షణ కోల్పోయి దాడి చేయడ ం సరైంది కాదన్నారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, అంజి, వీరబాబు, సతీష్, వెంకీ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంధంగా కంపచెట్లు తొలగించిన గ్రామ ప్రజలు

*అనంతగిరి, మే 28 ప్రభాతవార్త*



అది అడవి కాదు... ఊరే... అయినా అడవిని తలపించేలా ఏపుగా కంపచెట్లు పెరిగాయి. నివాసాల మధ్య ఇవి ఉండడంతో స్థానిక ప్రజలు అగచాట్లకు గురవుతున్నారు. దీనికి తోడు చెత్త చెదారం ఎక్కువగా ఉండడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో స్థానికులే పాలకులై స్వచ్ఛంధంగా జెసిబితో కంపచెట్లను తొలగించిన ఘటన మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సమస్యను స్థానికులు పలుమార్లు పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా వారు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ పారిశుద్య కార్యక్రమాలు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినా స్థానిక సర్పంచ్, కార్యదర్శి నేటి వరకు 10 శాతం పనులు కూడా పూర్తి చేయకపోవడం గమనార్హం. మండల అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రామ అభివృద్ధి కుంటుపడిందని, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఆలయ నిర్మాణం కోసం ఎమ్మెల్యే రూ.25 వేల విరాళం అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, మే 28 ప్రభాతవార్త*



సంసా ్థన్‌నార్యాణపురం పట్టణంలోని అంబేద్కర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవానికి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తనవంతు సహాయంగా సమకూర్చిన రూ.25 వేల నగదును నారాయణపురం సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డిల చేతుల మీదుగా మాజీ సర్పంచు ఏర్పుల అంజమ్మకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు భిక్షం, జక్కిడి ఆదిరెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, సోమనబోయిన చంద్రశేఖర్, చిరంజీవి శ్రీకాంత్, కొండ నవీన్, నీళ్ల లింగస్వామి, కొండ నవీన్ తదితరులున్నారు.

## ఈ నెల 31న విగ్రహాల ఆవిష్కరణ

*మునగాల, మే 28 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వారు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జాతీయ నాయకుల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, భరత్ భూషణ్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీంతో పాటు జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. విగ్రహాల ఆవిష్కరణ అనంతరం గ్రామంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*సంస్థాన్‌నారాయణపురం, మే 28 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1977-78 ఎస్సెస్సీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులు నేలపట్ల రఘు నాథం, పుల్లయ్యలను ఘనంగా సత్కరించారు. నాటి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో కానుగుల వెంటకయ్య, కొండోజు శ్రావణ్‌కుమార్, సికిలంమెట్ల వెంకటేశ్వర్లు, వడ్డెపల్లి రాములు, గుత్తా శేఖర్, వి.నర్సింహా, ఎస్.కిష్టయ్య, అచ్చయ్య, రాంమూర్తి, ఆంజనేయులు తదితరులున్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు





నేరేడుచర్లటౌన్ మే 28 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలివద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్‌టిఆర్ అభిమానులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల పట్టణ, మండల అధ్యక్షులు పొనుగోటి జంగారావు, ఇంజమూరి వెంకటయ్య, టిడిపి సీనియర్ నాయకుడు పాల్వాయి రమేష్‌లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచస్థాయిలోకి తీసుకెళ్లిన ఘనత ఎన్‌టిఆర్‌దే అన్నారు. ఎన్‌టిఆర్‌ఒక వ్యక్తి కాదని మహోన్నత శక్తి అని, ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలను ప్రపంచస్థాయిలో జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అజేయంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగంటి పుల్లయ్య, నిమ్మగడ్డసుబ్బారావు, కుంటిగొర్ల రామచంద్రయ్య, అల్లు నాగభూషణం, సాంబ సైదులు, శివనేని శ్రీరాములు, చందమళ్ల వెంకన్న, చింతల నర్సింహారావు, జింకల పిచ్చయ్య, ఆళ్ల దశరథ, రావి అశ్వంత్, మాలాద్రి, ఎరసింగ్ నారాయణ, చెరుకుపల్లి కిశోర్, కొల్లు వెంకటేశ్వరరావు, కామళ్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సదన్ ప్రారంభోత్సవానికి తరలి రండి

### - తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంబొట్ల ఫణికుమారశర్మ

నేరేడుచర్లటౌన్ మే 28 ప్రభాతవార్త

ఈనెల 31న హైద్రాబాద్ గ్రేటర్ పరిధిలోని గోపనపల్లిలో బ్రాహ్మణ సదన్‌ప్రారంభోత్సవానికి బ్రాహ్మణ అర్చకులువేలాదిగా తరలి రావాలని తెలంగాణ బ్రాహ్మణపరిషత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, దూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నంబొట్ల ఫణికుమార్‌శర్మ ఆదివారం కోరారు. ఈ భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రారంభిస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దూప దీప నైవేద్య పథకం, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అర్చకులకు లబ్ది చేకూరే విధంగా ఈ పథకం వర్తింపజేశారని బ్రాహ్మణ సమాజ సంక్షేమానికి తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఏర్పాటు చేసి బెస్ట్ స్కీం వివేకానంద విదేశీ విద్యాపథకాలు అమలు చేశారని, రంగారెడ్డి జిల్లా గోపనపల్లిలో



10 ఎకరాల సువిశాల ప్రాంగణంలో రూ.12 కోట్లతో నిర్మించిన బ్రాహ్మణసదన్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్చక, బ్రాహ్మణ కుటుంబాలు తరలి రావాలని ఆయన కోరారు.

## సంక్షేమం, అభివృద్ధితోనే బిఆర్‌ఎస్‌లో చేరికలు

నేరేడుచర్లటౌన్ మే 28 ప్రభాతవార్త




రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి పనులతో బిఆర్ఎస్ పార్టీలోకి ఆకర్షితులవుతున్నారని హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణం కనకయ్య, కర్ణం శ్రీనులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబి కండువాలు కప్పి ఆహ్వానించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడు జరగని విధంగా అన్ని రంగాలలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేస్తూ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మాజీ మండల అధ్యక్షుడు చింతకుంట్ల సోమి రెడ్డి, ఉపసర్పంచ్ కర్ణం నర్సయ్య, బిసిసెల్ మండల అధ్యక్షుడు కర్ణం అరవింద్, గ్రామశాఖ అధ్యక్షుడు శానం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నేరేడుచర్లటౌన్ మే 28 ప్రభాతవార్త



నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల 2002-2003 సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు అపూర్వంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. విద్యనభ్యసించి 20 సంవత్సరాల క్రితం విడిపోయిన విద్యార్థులు నేడు ఒకచోట కలుసుకొని ఆనందోత్సాహంగా గడిపారు. ఆనాటి పాత జ్ఞాపకాలనునెమరువేసుకొని ఒకరినొకరు గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను పూలమాలలతో, శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, కొప్పుల రంగారెడ్డి, చిన్నప్ప, సువర్ణ, శ్రీనివాస్, వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాస్, పూర్వవిద్యార్థులు సతీష్, యుగంధర్, సోమిరెడ్డి, సైదులు, శ్రీకాంత్, సైదయ్య, భాస్కర్, చిరంజీవి, శేఖర్, గాంధీ, కిరణ్, రామకృష్ణ, నరేష్, సందీప్, సరిత,సునిత, సంధ్య, రేవతి, లక్ష్మిజనక, మదార్‌బి, కళ్యాణి, జ్యోతి, జానీబేగం, పర్వీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నా రు.

## ఎన్‌టిఆర్ పవిత్ర ఆశయాలను అమలు చేయాలి

మేళ్ళచెరువు మే 28 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో ఆదివారం నందమూరి తారక రామారావు శతజయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ పవిత్ర ఆశయాలను అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాలలో సినీ గేయరచయిత త్రిపురనేని కళ్యాణ చక్రవర్తి, బండారుపల్లి రామకృష్ణ, కొమ్మినేని నాగమల్లేశ్వరరావు, వెంకటేశ్వర్లురెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాధవరావు, అశోక్, సురేష్, గోపి, వీరభద్రరావుతోపాటు అధిక సంఖ్యలో ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## గూడూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరికలు

బీబీనగర్, మే 28 ప్రభాతవార్త



రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన యువకులు, నాయకులు గడ్డం కృష్ణ, బండారి రమేష్, రొంపి రాజయ్య, మర్కల మని, పిడుగు మనోజ్, బొమ్మలపల్లి నరేష్‌లు ఆయా పార్టీలకు రాజీనామా చేసి గూడూరు నారాయణరెడ్డి సమక్షంలో జూబ్లీహిల్స్‌లో బిజెపి కండువా కప్పుకుని బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బండి సంజయ్ నాయకత్వంలో బిజెపి రోజు రోజుకు బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు నాశబోయిన సాయి, రాయరావుపేట బిజెపి అధ్యక్షులు మెట్టు వినోద్, బొర్ర వెంకటేశం, రొంపి బాలచందర్ తదితరులున్నారు.

## ఇంటి పన్నులు తగ్గించాలని ఎమ్మెల్యేకు వినతి

చౌటుప్పల్, మే 28 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఇంటి పన్నులు అధికంగా వసూళ్లు చేస్తున్నారని, వెంటనే ఇంటి పన్నులను తగ్గించాలని కోరుతూ పట్టణానికి చెందిన ప్రముఖులు ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కలిసి విన్నవించారు. అదే విధంగా పట్టణంలో రహదారి ఇటు, అటుగా వెళ్తున్న పట్టణ వాసులకు ట్రాఫిక్ పోలీసులు వివిధ రకాల చాలానాలు వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తక్షణం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బత్తుల శ్రీశైలం, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఊడుగు మల్లేశం, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తిరందాసు ధనుంజయ్య, తాడూరి పరమేష్, బాబా షరీఫ్, బొడిగె బాలక్రిష్ణ, దండ అరుణ్‌కుమార్, గోపగోని లక్ష్మణ్, సందగళ్ల సతీష్, వర్తక సంఘం అధ్యక్షులు వీసం చంద్రారెడ్డి, ఢిల్లీ శంకర్‌రెడ్డి, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, నరసింహా, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, కానుగు శేఖర్, చోటేబాయి, కట్కూరి కిరణ్ తదితరులున్నారు.

## ఘణంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

చౌటుప్పల్, మే 28 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలను మండల టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు ఎండి.హన్నుబాయి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఆయన తెలుగు ప్రజలకు, రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. పార్టీని స్థాపించిన 9 నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి తెలుగు ప్రజలకు సేవలందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. టిడిపి వీరాభిమానులు శెవ్వగోని ఇస్తారిగౌడ్, తూర్పునూరి చంద్రయ్యగౌడ్, ఉష్కాగుల జంగయ్యగౌడ్, గంగాపురం దశరథలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్ల పర్వతాలు, యాట వెంకటేశం, సుంకరి జంగయ్య, చెరుకు అశోక్, గోవిందాచారి, వర్కాల వెంకటేశం, మారగోని అశోక్, తడక కోటేష్, శెవ్వగోని రమేష్, అంతటి కిష్టయ్య, ప్రభాకర్, సయ్యద్ శహాద్, బోదుల గణేష్, నజీర్, బోదుల సాయిఉ, సిలువేరు రాజు తదితరులున్నారు.

## డాక్టరేట్ గ్రహీత పరమేష్‌కు ఎమ్మెల్యే చిరుమర్తి సత్కారం

*చిట్యాల రూరల్, మే 28 ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చేకూరి పరమేష్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి జియాలజీ విభాగంలో ఆయన చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ అందజేసింది. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నార్కెట్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో పరమేష్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ఉన్నత విద్యకు పేదరికం అడ్డు కాకూడదని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత చదువుల్లోనూ ప్రతి ఒక్కరు రాణించాలని ఆకాంక్షించారు. నిరుపేద కుటుంబానికి చెందిన పరమేష్‌కు డాక్టరేట్ రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చిన్నస్వామి, దేవస్థాన కమిటీ చైర్మన్ బాలగోని రాజు, డైరెక్టర్ ఏదుళ్ల రాంరెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ ఆవుల జానయ్య, ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ, నాయకులు చేకూరి మల్లేష్, చేకూరి నరేష్, వంగూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలు... నైపుణ్యానికి మెరుగులు

*చిట్యాల రూరల్, మే 28 ప్రభాతవార్త*



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో పలువురు యువకులు స్వచ్ఛంధంగా నిర్వహిస్తున్న గుండ్రాంపల్లి గ్రంథాలయం, సమాచార కేంద్రం ఆధ్వర్యంలో చినా న్నరులకు 15 రోజుల పాటు చదరంగం, క్యారం బోర్డు, చిత్రలేఖనం వంటి అంశాలలో పట్టు సాధించేలా ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గత వారం రోజులుగా గ్రామానికి చెందిన సుమారు 30 మంది చిన్నారులు గ్రంథాలయానికి వచ్చి శిక్షణ పొందుతున్నట్లు గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చినా న్నరులు చరవాణిలకు అలవాటుపడ్డారు. వాటితో కలిగే దుష్పలితాలను దూరం చేయాలని, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు గ్రంథాలయాల్లో పుస్తక పఠనం చేయించాలనే ప్రధాన ఉద్దేశ్యంతోనే వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. చిన్నారులు తమకు నచ్చిన అంశాల్లో శిక్షణ అందుతుండడంతో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి చిన్నారులు ఉత్సాహంగా ఈ వేసవి శిబిరంలో పాల్గొంటున్నారు.

## ఉపేందర్ మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, మే 28 ప్రభాతవార్త*



మండలంలోని పల్లెపహాడ్ గ్రామ 2వ వార్డు సభ్యురాలు బత్తుల ప్రమీల వెంకట్ రెడ్డిల కుమారుడు ఉపేందర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట ఉప సర్పంచ్ శంకర్, మాజి సర్పంచ్ సత్తమ్మ , వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

## గ్రంధాలయానికి ఫ్యాన్లు వితరణ

*చిట్యాల రూరల్, మే 28 ప్రభాతవార్త*

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రంథాలయ, సమాచార కేంద్రం(గ్లిక్)లో పాఠకుల సౌకర్యార్థం చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన విశ్రాంత న్యాయమూర్తి కె. లక్ష్మణ్ రూ.5400 విలువ గల రెండు సీలింగ్ ఫ్యాన్లను యువ కవి బూర్గు గోపీకృష్ణ ద్వారా గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌కు ఆదివారం అందజేశారు. గ్రామానికి చెందిన పలువురు యువకులు 17 ఏళ్లుగా స్వచ్ఛంధంగా గ్రంథాలయాన్ని నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## భాదిత కుటుంబాలకు అమిత్‌రెడ్డి పరామర్శ

*చిట్యాల రూరల్, మే 28 ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన బత్తుల అండాలు అనారోగ్యంతో, పెద్దకాపర్తి గ్రామానికి చెందిన మర్రి యాదయ్య రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందగా ఆదివారం గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌కుమార్‌రెడ్డి ఆయా గ్రామాల్లోని భాదితుల నివాసాలకు వేర్వేరుగా వెళ్లి మృతుల చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒక్కో భాదిత కుటుంబానికి రూ. 10 వేల చొప్పున నగదును ఆర్ధిక సాయంగా అందజేశారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, రాచమల్ల వెంకన్న, బోయ సాయి, రవి, చరణ్, సందీప్, ప్రశాంత్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

*కేతేపల్లి, మే 28 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కొర్లపహాడ్ గ్రామానికి చెందిన కొప్పుల ఈశ్వర్(29) కుటుంబ కలహాలతో ఆదివారం తెల్లవారుజామున తన పొలంలోని చింత చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు. మృతుని భార్య భవాని ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నెహ్రూ వర్ధంతి

*కేతేపల్లి, మే 28 ప్రభాతవార్త*

భారతదేశాన్ని అభివృద్దిపథంలో నడిపిన దేశ ప్రధమ ప్రధాన మంత్రి



జవహర్‌లాల్ నెహ్రూ 58వ వర్ధంతిని ఆదివారం స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 200 సంవత్సరాల బ్రిటీష్ పాలన నుండి విముక్తి కలిగించి దేశాన్ని ఎంతో అభివృద్ది పథంలోకి తీసుకువచ్చిన మహనీయుడు, భారతదేశం వ్యవసాయ దేశంగా గుర్తించి ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టులు నిర్మించి దేశానికి అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యూసుఫ్ జానీ, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కోట పుల్లయ్య, భయ్యా ముత్తయ్య, మట్టి ఆంథోని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడినందుకే అవార్డులు

*దేవరకొండ,28మే,ప్రభాతవార్త:*



ప్రజల పక్షాన గత 20 సంవత్సరాల నుండి అనేక రకాల ఉధ్యమాలు నిర్వహించినందుకు తనకు జాతీయ అవార్డులు దక్కుతున్నాయని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ప్రైడ్ ఆఫ్ ఇండియా 2023 జాతీయ అవార్డును చైర్మన్ అభిషేక్, శ్రీనివాస గౌడ్‌కు అందించారు. మండలంలోని కొమ్మెనేపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పేద కుటుంబంలో జన్మించి ప్రజా సేవకు అంకితం అయ్యి, నిరంతరం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. తన సేవలను గుర్తించి వివిద సంస్థల చైర్మన్‌లు జాతీయ స్థాయిలో అవార్డులు అందించినందుకు శ్రీనివాస్‌గౌడ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

### ...వస్కుల కృష్ణయ్య

*దేవరకొండ,28మే,ప్రభాతవార్త:*



మాజి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు భారత రత్న ఇవ్వాలని దేవరకొండ అసెంబ్లీ కోఆర్డినేటర్ వస్కుల కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం పట్టనంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాజకీయాలలో ప్రభంజనం సృష్టించిన వ్యక్తి దివంగత మాజి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. తెలుగు ప్రజల గుర్తింపు విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారత రత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షుడు గార్లపాటి శ్రీను, నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నీల సుమన్, పిఏపల్లి మండల నాయకులు ,సీతారాములు యాదవ్, దొడ్డి శ్రీను, కృష్ణ, ఎన్టీఆర్ అభిమానులు గాజుల మురళి, సతీరాం, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమాద వెంకట్‌రెడ్డిని పరామర్శించిన కిషన్ నాయక్

*దేవరకొండ,28మే,ప్రభాతవార్త:*



మండలంలోని కర్నాటిపల్లి గ్రామానికి చెందిన నల్లమాద వెంకట్‌రెడ్డి ఇటీవల పాముకాటు కావడంతో విషయం తెలుసుకున్న అఖిలభారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ,కర్నాటిపల్లి ఎంపిటిసి నేనావత్ కిషన్ నాయక్ ఆదివారం వారి నివాసంవద్దకు వెళ్లి పరామర్శించారు. అనంతరం వెంకట్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నేనావత్ కుమార్ నాయక్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగం గౌడ్, చిత్రం రమేష్, సతీష్, సైదులు, అఖిల్, శ్రీను, పాండు, తదితరులు ఉన్నారు.

## ప్రజాపంపిణీ బియ్యం పట్టివేత

డిండి, మే 28 ప్రభాతవార్త

ప్రజాపంపిణీ చేసే బియ్యాన్ని పక్కదారి పట్టిస్తుండగా డిండి పోలీసులు చాకచక్యంగా వలపన్ని పట్టుకున్నారు. ఈసంఘటనకు సంబంధించి డిండి పోలీసులు అందించిన సమాచారం మేరకు ఆదివారం సాయంత్రం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా సింగరాజుపల్లి నుంచి చారకొండకు వెళ్లే దారిలో టాటా మ్యాజిక్ వాహనంలో 4.5క్వింటాళ్ల ప్రజాపంపిణీ బియ్యాన్ని తరిస్తుండగా అనుమానం వచ్చి వాహనాన్ని తనిఖీ చేశారు. దీంతో వాహనంలో ఉన్న ప్రజా పంపిణీ బియ్యాన్ని గుర్తించి నిందితుడైన నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండకు చెందిన పాటి వెంకటేష్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు డిండి ఎస్ఐ దేరంగుల సైదులు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజాపంపిణీ చేసే బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలి

### మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, మే 28 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు దైవ భక్తిని కలిగివుండాలని, దైవ భక్తితోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలంలోని పరడ గ్రామంలో జరిగిన శ్రీరేణుకా ఎల్లమ్మ, మారెమ్మ పండుగలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ సర్పంచి పుట్టా నర్సింహారెడ్డి, గడుసు శంకర్‌రెడ్డి, పెద్ది యాదగిరి, చెనగోని సతీష్, మిట్టపల్లి శివశంకర్, బూరుగు శ్రీను, దార బిక్షం, గుండాల మల్లేష్‌గౌడ్, సోమగాని రామకృష్ణ, మన్నెం మణిదీప్, కనుకుల ధర్మారెడ్డి, గంజి మురళీధర్, దడిపల్లి కిరణ్, దండెంపల్లి సైదులు పాల్గొన్నారు.

## ఎన్ని అడ్డంకులు ఎదురైనా అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి తీరుతాం

మర్రిగూడ, మే 28 ప్రభాతవార్త



ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని అవాంతరాలు కలిగించినా బాబాసాహెబ్ అంబేద ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తీరుతామని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు స్పష్టం చేశారు. ఆదివారం మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామాన్ని వారు సందర్శించి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును అడ్డు కోవడం అవివేకమని, దళిత యువకులపై బెదిరింపులు మాను కోవాలన్నారు. విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానుపాటి భిక్షమయ్య, కోరే సాయిరాం, నారపాక అంజి, నాగిళ్ల మారయ్య, అశోక్, ఏర్పుల యాదయ్య, లింగస్వామి, ఏర్పుల రమేష్, కృష్ణ, యాదయ్య, మల్లయ్య, వరికుప్పల ఈదయ్య, మల్లయ్య, అయితగోని పాపయ్య, పాక కిరణ్, దామర యాదయ్య, మానుపాటి అంజయ్య, కల్మర రాములు తదితరులు పాల్గొన్నారు.

## యశోదమ్మకు నివాళులు అర్పించిన వేముల

నార్కట్‌పల్లి, మే 28 ప్రభాతవార్త

ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు నీరుడు అశోక్ రెడ్డి మాతృమూర్తి నీరుడు యశోదమ్మ దశదినకర్మకు నియోజకవర్గ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం హాజరై ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మీయ పలకరింపులతో ఎమ్మెల్యే సందడి

## మార్నింగ్‌వాక్‌లో కలియతిరిగిన ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్, మే 28 ప్రభాతవార్త

నిత్యం ఏదో ఓ కార్యక్రమంలో బిజీగా ఉండే నకిరేకల్ శాసనసభ్యులు ఆదివారం ఉదయం కట్టంగూర్ మండలకేంద్రంలో మార్నింగ్ వాక్‌లో కలియతిరిగారు. ఈ సందర్భంగా ప్రతి గడపగడపులో ఆత్మీయ పలకరింపులతో సందడి చేశారు. ఈ సందర్భంగా పిల్లలను, వృద్ధులతో మాట్లాడి వారి చదువులను, ఆరోగ్య పరిస్థితులను, గ్రామంలో, వార్డుల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు పెన్షన్ అందుతుందా లేదా అనే విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలను గురించి అడిగారు. గ్రామంలోని సిసి రోడ్ల సమస్యలను,వీధి దీపాలు, విద్యుత్‌స్థంభాల సమస్యలను ప్రజలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి దృష్టికి తీసుకువచ్చారు. టీస్టాల్ వద్ద టీ తాగుతూ, టిఫిన్ సెంటర్ వద్ద టిఫిన్ చేస్తూ సామాన్యులవలె కలిసిపోయారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయని, ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా బిఆర్ఎస్‌కు మద్దతు పలకాలని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కట్టంగూర్ మండలకేంద్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని, గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు,పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్, అంతటి శ్రీను, నోముల వెంకటేశ్వర్లు, కానుగు లింగయ్య, నిమ్మల సత్యనారాయణ, బొల్లెద్దు యాదయ్య, చౌగోని జనార్ధన్‌గౌడ్, శ్రీపాద రామకృష్ణ, ఐతగోని సైదులు, రెడ్డిపల్లి మనోహర్, పొడిచేటి సైదులు, అంతటి నగేష్,జిల్లా యాదయ్య, గోగు బాలసైదులు,యర్కల నాగరాజు, యర్కల శ్రీను పాల్గొన్నారు.





# టిడిపి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు

నల్లగొండ టౌన్, మే 28 ప్రభాతవార్త



ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలను నల్లగొండ నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ ఎల్‌వి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం పనిచేసిన కటికం సత్తయ్యగౌడ్ ఎన్‌టిఆర్ మీద అభిమానంతో శత జయంతి కార్యక్రమంలో పాల్గొని హైద్రాబాద్ రోడ్డులోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న తుమ్మల మధుసూదన్‌రెడ్డి, కటికం సత్తయ్యగౌడ్, ఎల్‌వి యాదవ్‌లు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారి రాజకీయ, సామాజిక చైతన్యం కోసం కృషి చేసిన మహానుభావుడని తెలిపారు. ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరూ కూడా ఆయనను ఒక దేవుడిగా భావిస్తారని, రాబోయే యువతరం ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, ఆయన సమాజం కోసం చేసిన కృషిని ఒక పాఠంగా ప్రతి ఒక్కరు అభ్యసించాలని, రాబోయే రోజుల్లో తెలుగు వారి అభ్యున్నతి కోసం ఆయన ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమాజంలో చైతన్యం తెచ్చిన ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలని టిడిపి పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్‌టిఆర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, ఆకునూరి సత్యనారాయణ, కూరెళ్ల విజయ్‌కుమార్, గుండు వెంకటేశ్వర్లు, బక్కతోళ్ల ఇస్తారి, పాలడుగు నాగరాజు, వనమా మనోహర్, సిద్దిక్, మహేశ్వరం గోపాల్, కంచనపల్లి క్రాంతికుమార్, జంపాల చంద్రశేఖర్, వీర్ల పరమేష్, అండెం తిరుపతయ్య, గుత్తా శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలి

మర్రిగూడ, మే 28 ప్రభాతవార్త




జూన్ 4వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా గర ్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ చేపట్టే బహిరంగ సభలో మండలం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్, కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్‌గౌడ్, కొండ్రెడ్డి గిరి, మండల కౌన్సిల్ సభ్యులు అల్వాల నర్సింహ, జిల్లా బాలకృష్ణ, కృష్ణయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కోమటిరెడ్డి పరామర్శ

నార్కట్‌పల్లి, మే 28 ప్రభాతవార్త



మండలంలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన రామలింగ యాదవ్ ఇటీవలి రోడ్డు ప్రమాదానికి గురై నల్లగొండ పట్టనంలోని సంకల్ప ఆస్పత్రిలో చికితంస పొందుతున్న విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలసుకున్నారు.ఆయన వెంట దైద రవీందర్, కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ తదితరులు ఉన్నారు.

# ఉత్సవాలకు ముస్తాబైన నకిరేకల్ అయ్యప్పస్వామి ఆలయం

## సుందరంగా తీర్చిదిద్దన వైనం

## మూడు రోజులపాటు ప్రతిష్టాపన మహోత్సవాలు

## భారీగా తరలిరానున్న జనం,అతిరథమహారథులు

## ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

**నకిరేకల్, మే 28 ప్రభాతవార్త :** నియోజకవర్గకే ంద్రమైన నకిరేకల్ పట్టణం ఆధ్యాత్మికకేంద్రంగా విలసిల్లుతూ శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకకు సిద్ధమై అయ్యప్పనామ స్మరణలతో ఆలయం మారుమ్రోగనుంది. అయ్యప్పమాలధారలు, భక్తులు ఎంతోకాలంగా వేచిచూస్తున్న ఆలయం ప్రతిష్టాపనకు ముస్తాబైంది. ఈనెల 29వ తేదీ నుంచి 31వ తేదీవరకు మూడు రోజులపాటు వేడుకలకు ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు ఆలయాన్ని అన్నిహంగులతో తీర్చిదిద్దడంతోపాటు ఉదయం నుంచి రాత్రి వరకు పలు రకాలైన భక్తి కార్యక్రమాలను నిర్వహించనున్నారు ఆలయ కమిటీ వారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న శ్రీ హరిహర అయ్యప్పస్వామి దేవాలయం ఆలయ నిర్మాణ కమిటీ దైవ నిర్ణయం, దాతల దాతృత్వంతో సుందరంగా తీర్చిదాద్దారు. నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెంలో నూతనంగా సర్వాంగా సుందరంగా నిర్మించిన శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం ప్రతిష్టాపనకు సిద్ధమైంది. ఈనెల 29వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే అయ్యప్పస్వామి ఉత్సవాలకు ఆలయాన్ని కమిటీ చైర్మన్ నూకల రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నిరకాల ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఆలయ ప్రారంభంతో నకిరేకల్ మరో ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లనుంది. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రతిష్టాపన ఉత్సవాలకు కర్నూల్ పురోహితులు శ్రీసాబాదకాల్వ సుధాకర్‌చార్(హరినారాయణ గురుస్వామి) గారి కరకలాములచే ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి వావిలాల నాగఫణిశర్మ వెల్లడించారు. శ్రీహరిహరపుత్ర ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఈనెల 29న సోమవారం ఉదయం గణపతిపూజ,









పుణ్యాహవాచనం, రక్షాబంధనం, ఋత్విక్‌వరణం, యాగ మండప ప్రవేశం, మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం కార్యక్రమాలను నిర్వహించి అనంరం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. తిరిగి సాయంకాలం మృత్యంగ్రహణం, జలాధివాసం, అగ్ని ప్రతిష్టాపన, దీక్షా హోమము, మంగళహారతి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈనెల 30వ తేదీ మంగళవారం రెండవరోజున స్వామివారి ఆలయంలో ఉదయం ప్రాత:కాలపూజ, జపములు, యంత్రములకు, ప్రతిష్టామూర్తులకు అభిషేకము, హోమము, గ్రామోత్సవము, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆలయ కమిటీ వారు అన్నిరకాల ఏర్పాట్లు చేశారు. తిరిగి సాయంత్రం మహాస్నాపనము, క్షీరతర్పణం, ధాన్యాధివాసము, శయ్యాధివాసము, పుష్పాధివాసము, ప్రతిష్టాహోమములు, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగము, స్వస్థి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన మే 31వతేదీ బుధవారం రోజున ఉదయం ప్రాత:కాల పూజ, ప్రతిష్టాహోమాలు, ఉదయం 8.12గంటల నుంచి చిత్తా నక్షత్రయుక్త మిధున లగ్న శుభ పుష్కరాంశ యందు యంత్ర ప్రతిష్టాపన, విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజ స్థంభం, నవగ్రహాల, కలశ ప్రతిష్ట, బింబకళన్యాసము, ప్రాణ ప్రతిష్ట, పూర్ణాహుతి, మహాదాశీర్వచనము కార్యక్రమాలను నిర్వహించి అనంతరం మధ్యాహ్నం 1.30గంటలకు భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్నిరకాల ఏర్పాట్లను చేశారు. అదేవిధంగా అదే రోజు సాయంత్రం 6.30గంటలకు అయ్యప్ప భక్తుల కొరకు మహా పడి పూజ మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించి అనంతరం అల్పాహారం నిర్వహించనున్నారు.

### ఉత్సవాలకు తరలిరానున్న అతిరథ మహారథులు....

కాగా మూడు రోజులపాటు నిర్వహించే ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాలకు ఎంతోమంది ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్దఎత్తున భక్తులు హాజరుకానున్నారు. విశిష్ట అతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరుకానుండగా ముఖ్యఅతిథిలుగా రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, జడ్పీటిసి మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్ హాజరుకానున్నారు. అదేవిధంగా ప్రత్యేక ఆహ్వానితులుగా నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపి చామల శ్రీనివాస్, వైస్ ఎంపిపి గొర్ల సరితవీరయ్యయాదవ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణికృష్ణమూర్తిలతోపాటు స్థానిక వార్డు కౌన్సిలర్ పన్నాల పావనిశ్రీనివాస్‌రెడ్డి విచ్చేయనున్నారు. ఆలయ నిర్మాణానికి శ్రమించిన ఆలయ నిర్మాణ కమిటీ... కాగా శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి అయ్యప్పగుడి నిర్మాణ కమిటీ ఎంతో శ్రమించింది. భక్తులను సేకరించడం, విరాళాలను సేకరించడం, ఆలయాన్ని నిర్మాణంలో డిజైన్ల రూపకల్పన, వస్తువుల సేకరణ, సామగ్రి సేకరణ వంటి ఎన్నో కార్యక్రమాలను ఆలయ నిర్మాణ కమిటీ ఎంతో చాకచక్యంగా, భక్తిశ్రద్ధలతో చేపట్టారు. కాగా అయ్యప్ప గుడికి నిర్మాణ కమిటీకి గౌరవ సలహాదారులుగా నారి బక్కులు, పన్నాల రాఘవరెడ్డి, గౌరవాధ్యక్షులుగా బ్రహ్మదేవర రాంమోహన్, కొండ శ్రీనుగౌడ్, అధ్యక్షులుగా నూకల రఘునందన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా వీరవెల్లి రఘునాథ్, రావిరాల మల్లయ్య, కనుకుంట్ల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నారి రామచంద్రయ్య, కోశాధికారిగా గర్రె మురళి, సహాయ కార్యదర్శులుగా దేవరశెట్టి పెద్ద శ్రీనివాసులు, గుండా గోపి లతోపాటు కార్యవర్గ సభ్యులుగా రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పాలవెల్లి విశాఖ, వార్త నల్లగొండ జిల్లా బ్యూరో చీఫ్ శేషరాజుపల్లి వీరస్వామి, తేలుకుంట్ల రాజు, చింతల యాదయ్య, నడికుడి వెంకటేశ్వర్లు, అబ్బగోని జయకృష్ణ, గోపిశెట్టి గిరిబాబు, గద్దపాటి సురేష్‌లు వ్యవహరించనున్నారు. విగ్రహ ప్రతిష్టకు కన్వీనర్ల నియామకం... కాగా ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార క్రమానికి పలువురిని కన్వీనర్లుగా ఆలయ కమిటీ వారు నియమించారు. ఆరాల వెంకటేశ్వర్లు, నారి రామచంద్రయ్య, పాలవెల్లి విశాఖ, పాదూరి వెంకట్‌రెడ్డి, రావిరాల జగదీష్‌స్వామి, ఎదుళ్ల రామకృష్ణారెడ్డిగురుస్వాములను ఆలయ కమిటీ వారు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి కన్వీనర్లుగా నియమించారు.



### ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి : చైర్మన్ రఘునందన్‌రెడ్డి



శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్టాపన ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ నూకల రఘునందన్‌రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు ఆయన వివరాలను వెల్లడిస్తూ మూడు రోజుల పాటు జరిగే శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారి కృపకుపాత్రులు కావాలని కోరారు.

# అనాథలైన చిన్నారులకు ఆర్థిక సహాయం

చింతపల్లి,28మే,(ప్రభాతవార్త): రోడ్డుప్రమాదంలో నాలుగేళ్లక్రితం భర్త చనిపోయినా, ఇంటి పెద్ద దిక్కు అత్తమామలను కోల్పోయినా కూలి పనులను చేస్తూ తన ఇద్దరు చిన్నారులను చది వించుకుంటున్న చింతపల్లి మండల ం ఉప్పరపల్లి గ్రామా నికి చెందిన మెండె ఎల్లమ్మ ఇటీవల విద్యుత్ ఘాతా నికి బలైంది. కనీసం అంత్యక్రియలు కూడా చేయలేని నిరుపేద కుటుంబానికి గ్రామ పెద్దలే ఆర్థిక సహాయం అందించి అం త్యక్రియలు జరిపించారు. తల్లిద ండ్రులు, తాత నాయనమ్మలను కోల్పోయిన చిన్నారులు మెండె పావని , ప్రణీత్‌లు అనాథలుగా మారడంతో వారి భవిష్యత్తు, చదువులకు ఆసరా అందించి , వారి కుటుంబానికి అండగా ఉండాలనే మానవతా దృక్పదంతో నల్లగొండ జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం ఒక లక్షా 10వేల రూపాయలను ఉప్పరపల్లిలో యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలోనే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని , ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన పావని, ప్రణీతలకు జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం అండగా ఉంటుందని , వారి భవిష్యత్‌కు చేయూత నిస్తుందని అన్నారు యాదవ ఉద్యోగుల సంఘం అందించిన ఆర్థిక సహాయంతోపాటు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ 10వేలరూపాయలు, కస్తూరి ఫౌండేషన్ అధినేత కస్తూరి శ్రీ చరణ్ 10వేలు, నిడమనూరుకు చెందిన లయన్స్ క్లబ్ సభ్యులు నేతళ్ల వెంకటేశ్వర్లు 5వేలు మొత్తం ఒక లక్షా 35వేల రూపాయలను చిన్నారులకు అందజేసినట్లు తెలిపారు.



# ఘనంగా ప్రారంభమైన గంగమ్మ తల్లి ఉత్సవాలు

పెన్‌పహాడ్, మే 28, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని లింగాల గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవమైన గంగమ్మ తల్లి ఉత్సవాలను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద గొల్ల లోడంగి రామస్వామి అమ్మవారికి పట్టు వస్త్రాలను అందించగా వేద పండితులు ఇరువంటి వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో యాదవులు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి కాల సమయంలో గంపలల్లో బోనాలు ఎత్తుకొని గ్రామంలో బాజా బజంత్రిలతో ఊరేగింపు నిర్వహించి దేవాలయం వద్దకు చేరుకొని నైవేద్యాలు సమర్పించుకున్నారు. నేడు మొక్కుల్లో బాగంగా యేటాలను బలిగా సమర్పించి అనంతరం బందు మిత్రులకు విందు ఏర్పాటు చేయ్యనున్నట్లు పెద్ద గొల్ల లోడంగి రామస్వామి తెలిపారు. ఈ ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో పూజ గొల్ల పెరబోయిన వెంకటేశ్వర్లు, సారె గొల్లబొల్లం నాగరాజు, వార్డు సభ్యులు కొమ్మనబోయిన నాగరాజు, లోడంగి శ్రీరాములు, లోడంగి సైదులు, ఎల్లవుల నర్సయ్య, బొల్లం అరవిందు తదితరులు పాల్గొన్నారు.

# మహాజన సంపర్క అభియాన్‌ను విజయవంతం చేయాలి

చింతపల్లి,28మే,(ప్రభాతవార్త): ఈ నెల 30వ తేదీనుండి జూన్ 30వ తేదీవరకు జరిగే మహాజన సంపర్క అభియాన్‌ను విజయవంతం చేయాలి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతపల్లి మండల ఇన్చార్జ్ కర్నాటి సురేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల నసర్లపల్లి గ్రామంలో ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన సమావేశానికి సురేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ నెల 30కి 9సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా మహాజన సంపర్క అభియాన్ నిర్వహించనున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు కార్యకర్తలంతా కలిసి ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు పేర్లు మార్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి బిజెపియే ప్రత్యామ్నాయ పార్టీ , రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చినమోని రాములు, పోలేపల్లి సర్పంచ్ కసోజు బ్రహ్మాచారి,మండల సహాయ ఇన్చార్జ్ తిరుపతి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, ఎస్టీ సెల్ కన్వీనర్ సుమన్‌నాయక్,మండల ఉపాధ్యక్షులు ,క్రాంతిరెడ్డి,వడ్లకొండ మల్లేష్ యాదవ్, బిజెవైఎం సెల్ కోకన్వీనర్ గొడ్డటి మధు,మార్చాల మండల అధ్యక్షులు ఏర్పుల యాదగిరి, వడ్లకొండ వెంకటేష్, యాచారం గణేష్, స్థానిక బూత్ అధ్యక్షులు శిరమోని రాజుయాదవ్, దుగ్యా సంతోష్ ,సీనియర్స్ అంజయ్య, బత్తుల వెంకటయ్య, సన్నాయిల పరుశురాములు,జబ్బు మధుయాదవ్, జక్కుల రమేష్, ఎరుకల యాదగిరి, జానకిరాముడు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.



# వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మన్నెం రంజిత్ యాదవ్

పెద్దవూర, మే 28 (ప్రభాతవార్త):



పెద్దవూర మండలం తెప్పలమడుగు గ్రామంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పల్లెబోయిన రమేష్‌యాదవ్ గారి తమ్ముడు సాయికుమార్ -పూజితల వివాహానికి హాజరై నూతన దంపతులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్ ఆశీర్వదించారు. వారితో పాటు టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జానపాటి లక్ష్మయ్యయాదవ్, హాలియా మున్సిపాలిటీ కోఆప్షన్ రావుల లక్ష్మమ్మలింగయ్యయాదవ్, బిఆర్ఎస్వి నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు కుంటిగొర్ల రాజశేఖర్, పల్లెబోయిన శంకర్‌యాదవ్, యదాల యాదయ్యయాదవ్, కుంటిగొర్ల మార్కొండయ్య, పల్లెబోయిన మల్లేష్, వీరబోయిన నాగయ్య, పల్లెబోయిన రామకృష్ణ, కట్టెబోయిన సైదయ్య, కట్టెబోయిన సైదయ్య, కట్టెబోయిన బుచ్చయ్య, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# మృతుల కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

తుర్కపల్లి (ప్రభాతవార్త):



మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ముత్యాల కృష్ణమూర్తి అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని, అదే గ్రామానికి చెందిన పల్లపు రాజు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో ఆదివారం రెండు కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా కార్యదర్శి పవన్‌రాజ్, గ్రామశాఖ అధ్యక్షుడు కొన్ని దుర్గాసులు, నాయకులు సింగం శీను, గొనె గణేష్, బోదాసు కృష్ణ, కొన్ని ఆకాష్, బండారు స్వామి, గుర్రాల కనకయ్య, వరికుప్పల రవి, వరికుప్పల శేఖర్, శివరాత్రి మల్లేష్, వరికుప్పల లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పడాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

తుర్కపల్లి (ప్రభాతవార్త):



మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ముత్యాల కృష్ణమూర్తి అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని, అదే గ్రామానికి చెందిన పల్లపు రాజు అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని పడాల ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ ఆదివారం రెండు కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ గోనె కృష్ణ, బర్ల లక్ష్మణ్, శ్రీపతి కాళిదాస్, గోనే విజయ్, దొంకెని ప్రభాకర్, పల్లపు ప్రసాద్, తాళ్ల వెంకట్ గౌడ్, శ్యామల బాలకృష్ణ, మాదాసు శ్రీపాలు, బుద్ధి రాజశేఖర్, ముత్యాల మధు, ముత్యాల కర్నాకర్, ముత్యాల రాజు, గోధుమగుంట మధు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ సంస్కర్త ఎన్టీఆర్

తిపురారం,28మే,(ప్రభాతవార్త): రాజకీయాలంటే అది బ్రహ్మ పదార్థం కాదని , ప్రజా స్వా మ్యంలో బడుగు ,బల హీన వర్గాలకు రాజ్యా ధికారంలో భాగస్వామ్యం కల్పిం చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ రాజకీయ సంస్కర్త అని టిడిపి మండల అధ్యక్షులు సబ్బు బలరా ంరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు తెలుగు జాతి ఆత్మగౌరవానికి వన్నె తెచ్చిన మహామనిషి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరి సైదులు, మధు, వెంకన్నయాదవ్, శ్రీనివాస్ యాదవ్,వెంకటరెడ్డి, ఎస్‌కెబాల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి నరసింహస్వామి సేవలో ప్రముఖులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై గల యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం ఇంటెలిజెన్స్ ఐజీ డా.ఆశిష్, భూపాల్ రాజీవ్‌రంజాన్ ఐపీఎస్, బీహార్ సంజీవ్ అరోరా (ఐపీఎస్)లు దర్శించుకున్నారు. అదేవిధంగా ఫైనాన్స్ సెక్రటరీ మరియు ఫైనాన్స్ అడ్వైజర్ ఎన్.శివశంకర్ కుటుంబసమేతంగా విరివిగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం వద్దకు చేరుకుని వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ఆలయం వెలుపలికి వచ్చిన వీరు ఆలయ పరిసరాలను పరిశీలించి మంత్రముగ్ధులయ్యారు. అనంతరం అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు ఊడెపు రాజు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఎండాకాలం సెలవులు రావడంతో ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అయితే ధర్మ దర్శనం క్యూలైన్‌లో వెళ్ళే భక్తులకు సుమారు మూడు గంటలు సమయం పట్టింది. ప్రత్యేక దర్శనం టిక్కెట్ కొనుక్కొనే భక్తులకు ఒక గంట సమయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీస్వామి వారి నిత్యకళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పరిసర ప్రాంతంలో ప్రసాద విక్రయ శాలలో, కళ్యాణకట్ట, పుష్కరి ప్రాంతాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు.

## ఎస్ఐ మహేష్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి

నాగారం 28 ప్రభాతవార్త

మోతె మండలంలోని విబ లాపురంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మట్టిపల్లి సైదులుపై విచక్షణ రహితంగా దాడి చేసి అరెస్టు చేసిన మోతె మండల ఎస్ఐ మహేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అనంతుల మల్లయ్య అన్నారు. ఆదివారం భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోతె మండలం విభలాపురంలో శుక్రవారం జరిగిన సంఘటన దౌర్భాగ్యమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నత అధికారులపై ఎంతైన ఉందని బాధ్యత కలిగిన మోతె మండల సబ్ ఇన్స్‌ఫెక్టర్ వ్యవహరించిన తీరు బాధకరమని తక్షణమే విధుల నుండి తనను సస్పెండ్ చేస్తూ అక్రమంగా అరెస్టు చేసిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మట్టిపల్లి సైదులు, మోతె మండల సిపిఎం పార్టీ కార్యదర్శి గోపాల్‌రెడ్డిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐను సస్పెండ్ చేసే ఉత్తర్వులు జారీ చేయాలని ఉన్నత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎలుక సోమయ్య, వంగాల శేఖర్‌గౌడ్, మల్లె సోమయ్య, రవిశంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## మట్టిపల్లి సైదులుపై దాడికి పాల్పడ్డ ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

తుంగతుర్తి 28 ప్రభాతవార్త

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులుపై మోతె ఎస్ఐ మహేష్ పరుష పదజాలం వాడి అమానుషంగా దాడి చేయడం హేయమైన చర్య అని వెంటనే అతనిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ శుక్రవారం మోతె మండలంలోని విబులాపురం గ్రామంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న నాయకులపై పోలీసులు దాడి చేశారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పక్షపాతంగా ఇల్లు ప్లాట్లు ఉన్న వారికే డబుల్ బెడ్ రూంలు ఇవ్వడం మంచిది కాదని నిరసన తెలుపుతున్నామని అన్నారు. పోలీసులు నిర్దాక్షిణ్యంగా అక్కడ ధర్నా చేసే వారి మీద దాడి చేసి ముఖ్య నాయకుడైన సైదులును నెట్టేసి కింద పడేసారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే మరియు పోలీసులు ప్రవర్తిస్తున్నారని అన్నారు. సైదులుపై దాడిని ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని అన్నారు.



## వడ దెబ్బకు గురై వన సేవకుడు మృతి

ఆత్మకూర్ఎస్, మే 28, ప్రభాతవార్త:

ఆత్మకూర్ ఎస్ మండలం నెమ్మికల్ కు చెందిన ఉపాధిహామీ వనసేవక్ గంపల దేవదాసు(58) వడదెబ్బ సోకి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేవదాసు గత రెండేళ్లగా గ్రామంలోని హరితహారం పల్లె ప్రకృతి వనం మొక్కలకు సేవకులుగా పనిచేస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఎండల్లో సైతం మొక్కలకు నీళ్ల కాకుండా తరచుగా పనులు చేస్తున్నాడు. గత రెండు రోజులుగా వడదెబ్బ సోకి అస్వస్థకు గురయ్యాడు. దేవదాసు మృతదేహాన్ని స్థానిక సర్పంచ్ గంపల దేవీదు పంచాయితీ కార్యదర్శి హరికృష్ణ అసిస్టెంట్ రాము సందర్శించారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతులు దేవదాసు కు భార్య ఒక కూతురు కుమారుడు ఉన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన దాచారం సర్పంచ్ మృతి

ఆత్మకూర్ఎస్, మే 28, ప్రభాతవార్త:

గ్రామపంచాయితీ పరిధిలో హరితహారం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటేందుకు శనివారం స్థల సేకరణ పరిశీలించి ఇంటికి వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలైన ఆత్మకూర్ఎస్ మండలం దాచారం గ్రామ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మహ్మద్ అలీ(51) హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు మహమ్మద్ అలీ గత కొంతకాలంగా సూర్యాపేటలో నివాసముంటు గ్రామపంచాయితీకి రోజు వచ్చి వెళ్తుంటారు. జూన్ లో ప్రారంభమయ్యే హరితహారం కార్యక్రమానికి మొక్కలు నాటేందుకు గాను కాల్వగట్లు, ప్రభుత్వ భూములు పరిశీలన చేసి ఇంటికి వెళ్తుండగా చివ్వెంల మండలం లక్ష్మీ నాయక్ తండా సమీపంలో పెట్రోల్ కోసం తన స్కూటీపై బంకులోకి వెళ్తుండగా సూర్యాపేట నుండి పల్సర్ బైక్ పై వస్తున్న ముగ్గురు యువకులు అతివేగంగా వచ్చి సర్పంచ్ మహమ్మద్ అలీ స్కూటీని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో సర్పంచ్ మహమ్మద్ అలీతో పాటు పల్సర్ బైక్ పై ఉన్న బానోత్ తరుణ్, ఆకాష్, దరావత్ విష్ణులకు గాయాలయ్యాయి. గాయాలైన నలుగిరిని సూర్యాపేట ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో నలుగురిని హైదరాబాద్‌కు తరలించారు. ఉస్మానియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. సింగర్ కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ మహమ్మద్ అలీ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మహమ్మద్ అలీ మరణ వార్త తీసుకొని ఆసుపత్రికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. మహమ్మద్ అలీ కుటుంబానికి సంతాపం తెలిపారు. మృతుడు మహమ్మద్ అలీకి భార్య, ఒక కూతురు, కుమారుడు ఉన్నారు.



## ఎస్ఐ శ్రీకాంత్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మండల ప్రజలు

పెన్‌పహాడ్, మే 28, ప్రభాతవార్త:

స్థానిక ఎస్సై బత్తిని శ్రీకాంత్‌గౌడ్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ప్రజలు, నాయకులు అధికారులు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తున్న తనకు శుభాకాంక్షలు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేసవి కాలంలో ఊర్లకు వెళ్లేవారు పోసులకు సమాచారం అందించి వెళ్లాలని దీంతో వారు తిరిగి వచ్చేవరకు వారి గృహాలకు రక్షణ కల్పించడం జరుగుతుందని కొత్త వ్యక్తులకు నమ్మొదని అలాంటి వారు తారస పడితే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ శత

చిలుకూరు, మే 28 ప్రభాతవార్త ;



మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను ఆదివారం టిడిపి మండల కన్వీనర్ కొండా సోమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేచి నివాళులర్పించారు. ఆనంతరం పండ్లు పంపిణీ చెశారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మండల కన్వీనర్ కొండా సోమయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం నేర్పిన వ్యక్తి పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థలను ప్రజల కు చేరువగా తీసుకొచ్చిన మహా గొప్పవ్యక్తి ఎన్టీఆర్ అనిఅ న్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసు కొచ్చి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లు నర్సయ్య, మండల ప్రచార కార్యదర్శి కోల్లు సత్యనారాయణ, టీ.యయ్.యస్.యఫ్ ని

## ఘనంగా ఎన్‌టీఆర్ శత జయంతి వేడుకలు

ఆలేరు, మే 28, ప్రభాతవార్త:

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలో రైల్వే గేట్ వద్ద ఆలేరు మండల పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మల్‌రెడ్డి సాంబి రెడ్డి, పట్టణ అధ్యక్షులు దాచర్ల నర్సింహులు, టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బోగ సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి వర్ధమాన్ వెంకటేష్, ఎన్‌టీఆర్ అభిమానులు, ఎండీ సలీం, ఆలేటి ఎల్లయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## వెంటవెంటనే ధాన్యం దించుకోండి,ఇబ్బంది కల్గించొద్దు : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, మే 28, (ప్రభాతవార్త)



కొనుగోలు కేంద్రాలనుండి తీసుకొచ్చిన ధాన్యం భస్తాలను వెంటవెంటనే దించు కున్నట్లైయితే లారీల తరలింపుకు సులభం అవుతుందని, రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శంకరనాయక్ హామాలీలకు సూచించారు. ఆదివారం మండలంలోని రామన్నగూడెం వద్ద ఇటీవల నిర్మించిన గోదాంకు ధాన్యం భస్తాలను తరలిస్తున్న క్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, నెల్లికుదురు పిఏసిఎస్ చైర్మెన్ కాసం లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డితో కలిసి పరిశీలించి హామాలీలకు పలుసూచనలు, సలహాలు అందచేశారు.

## రైతుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

దంతాలపల్లి, మే28, (ప్రభాతవార్త)



బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని గాలికొదిలేశారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాముగౌడ్ విమర్శించారు. ఆదివారం మండలపార్టీ అధ్యక్షుడు సందెల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభ సమయంలో కూడా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంలో బస్తాకు 10కేజీల చొప్పున తరుగు తీస్తూ సంబందిత అధికారులు, మిల్లర్లు వాటాలుగా పంచుకుంటున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇదంతా రైతులు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్దిచెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడ పూర్ణచందర్‌రెడ్డి, దాసరి మురళి, సాయికుమార్, ఉమేష్‌యాదవ్, రాజిరెడ్డి, వెంకన్న, శోభన్, బిక్షపతి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిపై కొడుకు దాడి

తొర్రూరు రూరల్, మే28, (ప్రభాతవార్త)



పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో భూతగాదాలతో కన్నతండ్రిపై కొడుకు కత్తితో దాడిచేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నెక్కొండ మండలం అమీనా పురం శివారు టిక్యతండాకు చెందిన మాలో తు రాములుకు ఇద్దరు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రాములు వద్ద ఉన్న మూడెకరాల భూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా వాటా ఇవ్వలేదని తండ్రిపై కోపం పెంచుకున్న చిన్నకుమారుడు స్వామి తండ్రి రాములు బందువుల ఇంటికి వెళ్లోచ్చే క్రమంలో తొర్రూరు బస్టాండ్‌లో నెక్కొండ బస్సు ఎక్కుతున్న క్రమంలో స్వామి కత్తితో తండ్రి రాములుపై ఒక్కసారిగా దాడిచేసి బైక్‌పై పరారయ్యాడు. రాములు తలకు, చేతికి తీవ్ర గాయాలు కాగా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రాములను వరంగల్ ఎంజిఎంకు తరలించారు.

## దీక్ష దివాస్‌ను జయప్రదం చేయండి

తొర్రూరు రూరల్, మే28, (ప్రభాతవార్త)



ఎన్నో పోరాటాల తర్వాత అనేకమంది ప్రాణత్యాగాలతో ఏర్పడిన భౌగోళిక తెలంగాణలో ఆశించిన ఆకాంక్షలు నెరవేరలేదని దీనిపై జూన్ 2నుండి 12వరకు మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథ ఆధ్వర్యంలో తలపెట్టే దీక్షదివాస్‌ను జయప్రదం చేయాలని సంఘం ఉమ్మడివరంగల్ జిల్లా స హాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామిని నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్దిపొందుతుందన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జూన్ 2నుండి దీక్షలు, ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు లాంటి నిరసనలు తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న, యాకయ్య, బాలు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## దశధిన ఖర్మకు హాజరైన ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, మే 28, (ప్రభాతవార్త)

మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన గోరంట్ల భద్రయ్య ఇటీవల రోడ్డు ప్రమాధంలో తమిళనాడు రాష్ట్రంలో మృతి చెందిన విషయం విధితమే.కాగ ఆదివారం మండలంలోని పార్వతమ్మగూడెం ఎంకెఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన దశదిన ఖర్మకు స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్,సతీమణి సీతామహాలక్ష్మి దంపతులు హాజరై గాయిత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత వద్దిరాజు కిషన్‌రావు,స్థానిక జడ్పిటీసి మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి,నెల్లికుదురు భారాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, తేళ్ళ శ్రీను, విజయ్ యాదవ్, చిన్న మల్లన్న,శ్రీనివాస్‌రెడ్డి, సుమన్‌తోపాటు పలువురు నాయకులతో కలిసి మృతుని చిత్రపటానికి పూలుచల్లి ఘన నివాళ్ళర్పించారు.



## రైతులకు అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**- లారీల ద్వారా ధాన్యాన్ని తరలించేందుకు కష్టపడుతున్న వైనం**

తంగళపల్లి, (ప్రభాతవార్త :

లారీల కొరతతో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పెద్ద మొత్తంలో నిల్వ ఉంది. వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా ధాన్యాన్ని తరలించేందుకు తంగళపల్లి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్లపైకి వచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను, వ్యాన్లను పంపుతూ రైతులకు బాసటగా నిలుస్తున్నారు. లారీల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అన్నదాతల కోసం వచ్చిపోయే లారీలను ఆపుతూ డ్రైవర్లను బ్రతిమిలాడుతూ లారీలను కొనుగోలు సెంటర్లకు పంపుతూ తూకం వేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లుకు తరలిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, పోలీసుల సహకారంతో కొంతవరకు కొనుగోలు సెంటర్లకు వాహనాలు తరలు తున్నాయి. దీంతో కొంతవరకు రైతులకు బాధలు తప్పుతున్నాయి. కొనుగోలు సెంటర్లు ప్రారంభమైన మొదట్లోనే ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు సరైన ప్రణాళికలు తీసుకుంటే ఇప్పుడు ఇంత ఇబ్బంది ఉండేది కాదని రైతులు వాపోతున్నారు. రైతుల కోసం సహకారం అందించడానికి రోడ్లపైకి వచ్చి అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రజలు అభినందిస్తున్నారు.



## ఘనంగా గంగమ్మ పండుగ

నెల్లికుదురు, మే 28, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని పెద్దచెర్వు కట్టపై మొండి చింతవద్ద ఉన్న గంగమ్మ గుడిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కావటి యాకన్న,పెద్దమనిషి మంచాల వెంకన్న నేతృత్వంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గంగమ్మ పండుగను పురస్కరించుకుని వేకువ ఝామున గంగమ్మ గుడిని పూదించి,ఆపై గంగమ్మకు యాదవ భక్తులు డప్పుచప్పుల్ల నృత్యాలతో భక్తిశ్రద్దలతో మొక్కులు చెల్లించుకునుటకు అధికసంఖ్యలో పాల్గొని, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని వాడల్లో ఓం శక్తి అమ్మవారి భక్తుల విన్యాసాలు,పాటలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో దుక్కిటెద్దు మృతి

నెల్లికుదురు, మే 28, (ప్రభాతవార్త)



మండలంలోని మునిగలవీడు శివారు జయరాం తండాకు చెందిన గుగులోతు జేత్యాకు చెందిన దుక్కిటెద్దు ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందినట్లు బాదితుడు జేత్యా తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....రోజు మాదిరిగానే ఆదివారం మేతమేసుకుంటూ పోయిన దుక్కిటెద్దుకు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్సుఫార్మర్ వైర్లు తాకడంలో విద్యుత్‌షాక్‌కు గురై రూ.60వేల విలువైన అరకమీది దుక్కిటెద్దు మృతిచెందిందని భోరున విలపిస్తూ తెలిపారు.కాగ సంఘటన స్థలాన్ని పరిశీలించిన సర్పంచ్ నల్లాని నవీన్‌రావు బాదితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఆ..దిశలో తాము కృషిచేయనున్నట్లు తెలిపారు.

## కవి సమ్మేళనంలో రాజిరెడ్డి దంపతులకు సన్మానం

ఇనుగుర్తి, మే 28, (ప్రభాతవార్త)



మండల కేంద్రానికి చెందిన శీలం రాజిరెడ్డి దంపతులకు షిర్డీసాయి ఆధ్యాత్మిక సేవాసమితీ ఆధ్వర్యంలో శ్రీషిరిడి సాయినారాయణ బాబా ఆశ్రయం సాయిబాబా సన్నిధిలో శనివారం రాజిరెడ్డి దంపతులకు సన్మానంను సాహిత్య కవి సమ్మేళన నిర్వాహకులు నిర్వహించారు. నిర్వాహకులు ఇచ్చిన అంశం దైవభక్తి..దేశభక్తి సమ్మిళితం చేసి ఊహించని రీతిలో అందరికన్న బిన్నంగా కవిత రాసి కవితాగానం చేసినందుకుగాను ఈ అరుదైన అవకాశం దక్కింది.కాగ మండలానికి కవి దంపతులను పలువురు మేదావులు అభినందిస్తున్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో వీరసావర్కర్ జయంతి వేడుకలు

భువనగిరి, ప్రభాతవార్త :

బిజేపీ ఆధ్వర్యంలో ఆదివారం వీరసవర్కర్ చౌరస్తాలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. హిందూ మహాసభలో సభ్యుడు, భారతదేశం యొక్క అంశంగా సామూహిక హిందూ గుర్తింపును సృష్టించడానికి చంద్రనాథ్ భస్ (హిందూత్వం) అనే పదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చారు. సావర్కర్ నాస్తికుడు, కానీ హిందూ తత్వశాస్త్రాన్ని ఆచరణాత్మకంగా ఆదరించేవాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నార్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షులు చందా మహేందర్‌గుప్తా, కౌన్సిలర్ రత్నాపురం బలరాం, బుర్ర రాకేష్, సీనియర్ నాయకులు సుర్వీ శ్రీనివాస్‌గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నాపురం శ్రీశైలం చిట్టిప్రోలు శ్రీధర్, సీనియర్ నాయకులు సాల్వేరు శ్రీనివాస్, ఎద్దుగాని సంతోష్, ఓబీసీ మోర్చా పట్టణ కోశాధికారి జాంగిర్, పత్తి వినోద్, కుంచం విజయ్ పాల్గొన్నారు.



# విశ్వకర్మ లెజెండరీ అవార్డు అందుకున్న ఎస్ఎస్ చారి

మోత్కూరు ప్రభాతవార్త:

విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన విశ్వకర్మ నేషనల్ సమ్మిట్, విశ్వకర్మ లెజెండరీ అవార్డ్స్ 2023 కార్యక్రమంలో మోత్కూరుకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా డైరెక్టర్, చిత్రకారుడు ఎస్ఎస్ చారి ఈ అవార్డు అందుకున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నందికొండ జగద్గురు కాళహస్తీశ్వర సంస్థానం గాయత్రి పీఠాధిపతి కాంతేంద్ర స్వాములు వారు, చెన్నై భువనేశ్వరి పీఠాధిపతి మల్లాది విష్ణు, విజయవాడ జడ్జి దేవ్ నరసింహ చారి, ఆంధ్రప్రదేశ్ విశ్వకర్మ కార్పొరేషన్ చైర్మన్ చొల్లేటి శ్రీకాంత్ చారి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు విశ్వనాథుల పుష్పగిరి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పర్యటన

చింతపల్లి,28మే,ప్రభాతవార్త:

చింతపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆదివారం పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. చాకలిశేరిపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రావు విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆలోచనా విధానాలే దేశానికి శ్రేయస్కరం అని భావించి తెలంగాణ ప్రభుత్వం సిఎం కెసిఆర్ ఆ మహనీయుడికి 125 అడుగుల అతిపెద్ద విగ్రహాన్ని నిర్మించినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ఘడియ గౌరారం గ్రామంలో పల్లె దవఖానాలను ప్రారంభించారు.అదేవిదంగా అదే గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మిషన్ భగీరధ వాటర్ ట్యాంకు పనులకు శంకుస్థాపన చేశారు.కుర్మెడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు గౌస్ పాషా గుండె ఆపరేషన్ అయిన విషయం తెలుసుకుని ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్,చింతపల్లి మండల జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, ఎస్టీసెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు మాస బాస్కర్, ఉడుత అక్రం, అండేకార్ వెంకటేశ్, పొగాకు శ్రీశైలం, కేతావత్ శ్రీను నాయక్, కేశగోని రవీందర్, మర్ల వెంకటయ్య, యండి.ఖాలేద్, రమావత్ మాంత్యానాయక్, ముద్దం కృష్ణయ్య,రాములు, నక్కమోని పరమేష్, మాచర్ల శ్రీశైలం, బొలగోని మల్లయ్య, ఆకుల శ్రీనివాస్, ఉడతల శ్రీను, సిమర్ల శ్రీనుయాదవ్, కొర్ర రమేష్; ముద్ద తిరుపతి, ఆరెకంటి మురళి, పందుల జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



నందమూరి తారక రామారావు 100వ జయంతి సందర్భంగా ఆత్మకూర్ మెయిన్ రోడ్డు మీద ఎన్టీఆర్ విగ్రహానికి ఆదివారం టీడీపీ మండల కమిటీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మారెడ్డి, మామిడి మోహన్‌రెడ్డి, ముదసాని శంకరయ్య, దయానందం దుర్గయ్య, నాతి బిక్షపతి వెంకన్న, సోమచారి, ఎలగందుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పాండుని పరామర్శించి మనోధైర్యం చెప్పిన డిసిసిబి చైర్మన్ గొంగిడి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



మండలంలోని చిన్న కందుకూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నెమలి పాండు కుమారుడు నెమలి సాయితేజ మరణించగా ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సాయితేజ భౌతికకాయానికి నివాళులర్పించారు. సాయితేజ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. పాండును పరామర్శించి ఓదార్చారు. పాండు కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

తుంగతుర్తి 28 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడేపల్లి వేణు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కాశీతండా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై కళా బృందంచే ఆటపాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా కంటి వెలుగు, హరితహారం, సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, నీటి సంరక్షణ తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ఉదయ్, శ్రీకాంత్, రాములు, ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ మహేష్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

నాగారం 28 ప్రభాతవార్త

మోతె మండలం విబలాపురంలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూంల ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులుపై విచక్షణ రహితంగా దాడి చేసిన ఎస్ఐ మహేష్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కడియం కుమార్ డిమాండ్ చేశారు. సమాజంలో జరిగే అవకతవకలను నిలదీసే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకునిపై దాడి చేసి పోలీసు రౌడీలాగా వ్యవహరించిన ఎస్ఐని తక్షణమే సస్పెండ్ చేయాలని అన్నారు. రాష్ట్ర ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న నిరుపేదలకు ఇండ్లు పంపిణీ చేయలేని అసమర్ధ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భిక్షం, సోమయ్య, వెంకటేశ్వర్లు, పద్మ, వెంకన్న, మారయ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# నర్సయ్య మృతి పట్ల సంతాపం

నాగారం 28 ప్రభాతవార్త



మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన పత్తెపురం నర్సయ్య(60) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతం మృతుని కుటుంబాన్ని సందర్శించి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఇటీవల పసునూరు గ్రామానికి చెందిన సుదగాని సోమక్క మరణించిన నేపథ్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఇరువురి కుటుంబాలకు రూ.5000 చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ, మండల నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కమటం శ్రీనివాస్, పంది శ్రీనివాస్, చిత్తలూరి వెంకటయ్య, మామిడి నాగయ్య, మల్లేపాక రవి, మల్లేపాక శ్రీను, మామిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెసోళ్లకు మిర్యాలగూడ అభివృద్ధి

### -బిఆర్ఎస్ పట్టణ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌యాదవ్



*మిర్యాలగూడ క్రైం, మే 28 ప్రభాతవార్త*

పదవులతో ప్రమేయం లేకుండా సుదీర్ఘ రాజకీయం గల మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గత నాలుగు దశాబ్ధాలుగా ఈ ప్రాంత సామాజిక, ఆర్థిక పరిస్థితులు, సమస్యలు తెలిసిన వ్యక్తిగా, తనకున్న అపారమైన అనుభవంతో రాజకీయాలకతీతంగా వేలాది కోట్లతో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు కళ్లుండి చూడలేని కబోదుల్లా మాట్లాడటం శోచనీయమని బిఆర్ఎస్ పట్టణ అధికారప్రతినిధి పిన్నిబోయిన శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అదివారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల కాలంలో మిర్యాలగూడ పట్టణ, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకమైన కార్యచరణతోన అన్ని రంగాలలో అభివృద్ధి చేసే క్రమంలో భాగంగా ప్రజా భాగస్వామ్యంతో, అందరి సహకారంతో లిప్టు ఇరిగేషన్లు, చారిత్రాత్మక యాదాద్రిపవర్‌ప్లాంట్, మినీ రవీంద్రభారతి, లింకు రోడ్లు, అంతర్గత అభివృద్ధి పనులు వారికి కనబడడం లేదా అన్ని ప్రశ్నించారు. చేసిన అభివృద్దిన ఆత్మీయ సమ్మేళనంలోన చెప్పడం జీర్ణించుకోలేని కాంగ్రెస్‌నాయకులు ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఒక రూపాయి కేటాయించకున్న నోరుమెదపని వారు రాజకీయ ఉద్దేశంతో తమపై విమర్శలు చేయడం గర్హనీయమన్నారు. ప్రజారోగ్యశాఖ నుండి పట్టణంలోని అన్ని అవాసవార్డులతో పాటు, శివారుప్రాంతాల అభివృద్దిలో భాగంగా సిసి రోడ్లు, డ్రైనేజీలు, తదితర పనులు చేపట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల అంతర్గత, అధిపత్య పోరులో పార్టీ నాయకులు కుమ్ములాడుకుంటుంటే వాళ్ల ఇల్లు చక్కబెట్టుకోవాలని సవాలు విసిరారు. అయన వెంట కొండల్, శ్రీకాంత్, జగదీష్‌లున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*కేతేపల్లి, మే 28 ప్రభాతవార్త*

మండల పరిధిలోని తుంగతుర్తి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని జోసెఫ్ త ంబి ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యను భోదించిన గురువులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, సునీతరాణి, లింగయ్య, రవీందర్, రాములు, విద్యార్థులు చిట్యాల సైదులు, కీర్తి, వెంకన్న, మహేశ్వరి, రాజు, సైదులు, సురేష్, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల వివరాల సేకరణ

*మర్రిగూడ, మే 28 ప్రభాతవార్త*

మండలంలోని ప్రతి గీత కార్మికుడు టిఎఫ్‌టి, సొసైటీ సభ్యుల వివరాలు సేకరించి నాంపల్లి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో అధికారులకు వివరాలు సమర్పించాలని మండల గౌడ సంఘం అధ్యక్షుడు పందుల రాములుగౌడ్, ఉపాధ్యక్షుడు కుక్కడపు ముత్యాలుగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గీత కార్మికులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన గీతా భీమా పథకం కోసం ఆధార్ కార్డు, వారి సంబంధిత నామిని కోసం మహిళల ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ జీరాక్స్ తప్పకుండా అందజేయాలన్నారు. త్వరలో గీత కార్మికులకు రైతు భీమా మాదిరిగా గీత భీమా అమలు చేయనున్నట్లు వారు తెలిపారు. గీత వృత్తిదారుల రక్షణ కోసం ముందుకు వచ్చి సీఎం కెసిఆర్‌తో మాట్లాడి ఒప్పించిన ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వారు గౌడ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు.

# పేదల పార్టీ కాంగ్రెస్‌కు ప్రజలు అండగా నిలవాలి

### తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీని, కాంగ్రెస్ ప్రజలు మరువవద్దు- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ నేతలు ఆదివారం ర్యాలీ తీసి నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ మేరకు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, యువకులు, రైతులు, మహిళలు చేరగా కేకే మహేందర్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నీళ్లు, నియామకాలు నిధులు అనే నినాదాన్ని కల్వకుంట్ల కుటుంబం తమ సొంత ప్రయోజనాలకు వాడుకుంటుందని ఆరోపించారు. లక్షల కోట్ల ప్రజా సొమ్మును దోచుకొని, రాష్ట్ర ప్రజలను అప్పులు చేసిన ఘనత కేసిఆర్‌ది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, సోనియా గాంధీకి ప్రజలు అండగా నిలవాలని అన్నారు. రాష్ట్రం వస్తే బతుకులు మారుతాయని ఆశపడ్డ ప్రజల ఆశలు అడియాశలయ్యాయని అన్నారు. రైతులు బాధపడుతుంటే ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. నేరెళ్ళ ఘటన మరువక ముందే అక్రమ ఇసుక రవాణా వల్ల మళ్లీ దేశాయిపల్లి యువకుడు మృతిచెందాడని అన్నారు. ఇక్కడి సహజ సంపదను దోచుకెళ్లి కోట్లు గడిస్తున్నది మంత్రి కేటిఆర్ కాదా అని ప్రశ్నించారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన అన్నదాతలకు రూ.10 వేల నష్టపరిహారం ఇస్తామన్న కేసీఆర్ హామీ ఎటుపాయే అని గుర్తు చేశారు. కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీలు ఇవ్వని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల సంగతి జాడే మరిచారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమం పల్లెల్లో ఇప్పటికీ కనిపిస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు ప్రతి కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జలగం ప్రవీణ్, గుగ్గిళ్ల శ్రీకాంత్, మునిగల రాజు, చోటు, గట్టు లింగారెడ్డి, ఎల్లారెడ్డి, దేవయ్య, రవి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ అందజేత

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం పోలీస్‌స్టేషన్ పరిధిలోని విలేజ్ నెం. 7కు చెందిన జయ్‌దేవ్ చంద్రదాస్ తన వీవో మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో ఈస్‌గాం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించి ఈస్‌గాం ఎస్ఐ జగదీష్ హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుల్ సయ్యద్ నయీమ్‌లకు మొబైల్ కనిపెట్టాలని తెలుపగా సీవీఐఆర్ పోర్టల్‌లో వివరాలను అప్‌లోడ్ చేసి మొబైల్‌ను కలిపెట్టారు. ఆదివారం జయ్‌దేవ్ చంద్రదాస్‌కు స్తానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మొబైల్‌ను అందజేశారు. ఎవరైనా తమ మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీవీఐఆర్ ద్వారా మొబైల్‌ను కనిపెట్టడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## దళిత బంధుతో అభివృద్ధి చెందాలి

*సిర్పూర్ (టి), ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండలంలోని లోనవెల్లి గ్రామంలో పుల్‌జాలే మారయ్యకు చెందిన దళిత బంధు యూనిట్‌ను ఆదివారం రోజున జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు ద్వారా వెనుకబడిన దళిత కుటుంబల్లో ఎంతో మార్పు చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ కిసర్ హుస్సేన్, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతి, బ్రహ్మయ్య, ఉమాజి, దోనిరావి, తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

## జైనూర్‌లో విఠలేశ్వర్ ఆలయ మహోత్సవం

*జైనూర్, ప్రభాతవార్త :*



జైనూర్ మండల కేంద్రంలో విఠలేశ్వరుని ఆలయంలో ఆది వారం ఆలయ 15వ వార్షిక వమోత్సవం వేడకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణం జరిగే 15 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు కార్యక్రమాలు నిర్వ హించారు. గత 15 సంవత్స రాలుగా ఆలయంలో ప్రతీ ఏడాది సప్తహాం కార్యక్రమాలు నిర్వహి స్తుండగా మే 28న ఆలయ మహోత్సవం నిర్వహించడం ఆనవాయితి.

# కలియుగ హరిహర క్షేత్రం .నేడే ఆలయ ప్రారంభోత్సవం



**చింతపల్లి,28మే,ప్రభాతవార్త:**

చింతపల్లి మండలం నాగార్జున సాగర్-హైద్రాబాద్ హైవే వింజమూరు వద్ద శ్రీ కలియుగ హరిహర క్షేత్రం ఆలయాన్ని ఆలయ వ్యవస్థాపకులు కావేటి ఫకిరా యాదమ్మ ఆధ్వర్యంలోమహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నేటి(సోమవారం)నుండి ఈ నెల 31బుధవారం వరకు మూడురోజులు నిర్వహిస్తున్నట్లు వారి కుమారులు,కుమార్తెలు కావేటి శ్రీనివాసరావు, వంశికృష్ణ, స్వర్ణలత, సరితలు తెలిపారు. ఈ కార్యక్రమాలు చిన్న జీయర్ స్వామి దివ్య మంగళాశాసనాలతో, త్రిదండి అష్టక్షరి సంపత్ కుమార రామనుజ జీయర్ స్వామి చేతులమీదుగా ప్రతిష్ట మహోత్సవం,యజ్ఞఅధ్వర్యులు శ్రీ హనుమాన్‌దీక్షితులు, కళ్యాణ దేవస్థాన వెంకటేశ్వరస్వామి స్వామి దేవస్థాన వ్యవస్థాపకులు,జ్యోతిష్య పండితులచే ఇతర పూజా క్యాక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం

**అలగడప(మిర్యాలగూడరూరల్), మే 28 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని వైష్టవిహోటల్‌లో అత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని అదివారం మిర్యాలగూడ మండలం అలగడప జడ్‌పిహెచ్ 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిర్వహించారు. అనంతరం 1999-2000 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పాల్గొని తమ చిన్న నాటి జ్ఞాపకాలు నెమరవేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన గురువులను శాలువాలు, గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మని, సుదర్శన్‌రెడ్డి, సలీమ్, నిర్మల, విద్యార్థులు పూసపాటి నరేష్, ఎస్‌కె అన్వర్,



లింగయ్య, నర్సింహా, భాస్కర్, సునిత, రాజేశ్వరి, జ్యోతిర్మయి, నాగేంద్రమ్మ, ఈశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు ఘన సన్మానం

**మిర్యాలగూడ క్రైం, మే 28 ప్రభాతవార్త**

హజ్ 2023 పవిత్ర మక్కాకు వెళ్లే యాత్రికులకు మిర్యాలగూడ పట్టణంలోని మస్జీద్ ఏ సరాయే మీరాలంలో అదివారం టియుడబ్ల్యుజే జిల్లా ప్రధానకార్యదర్శి, మస్జీద్‌కమిటి సభ్యులు మహమ్మద్ అస్లాం అధ్వర్యంలో అదివారం ఘనంగా సన్మానించారు. హజ్‌కు వెళ్తున్న యాత్రికులు మొహమ్మద్ బేగ్, ఇక్బాల్‌హుస్సేన్, అబ్దుల్‌ఖాదర్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తొలుత మస్జీద్ ఇమాంకరీముల్లా ఖుర్‌అన్ పఠనం, సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదొద్దీన్, ఎఐఎమ్ఐఎం రాష్ట్ర కమిటి సభ్యులు హంజాఖాద్రీల నాతేకలామ్‌తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాత్రికులు సహనంతో ప్రక్రియ పూర్తి చేయాలని మస్జీద్ ఏ సరాయేమీరాలం కమిటి అధ్యక్షులు మహిమూద్‌అలీ అన్నారు. మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అహ్మద్‌చావుస్ యాత్ర విజయవంతం కావాలని దుఅ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎమ్ఐఎం జిల్లా అధ్యక్షులు సమీఖాద్రి, మస్జీద్ ఇమామ్‌లు అక్బర్, హౌజింగ్‌బోర్డు మస్జీద్ కమిటి అధ్యక్షులు ఇక్బాల్‌షరీఫ్, టిడబ్లుజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, జర్నలిస్ట్ నాజీమోద్దీన్, ఉర్దూ జరల్నిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు



నాసరుద్దీన్, బిఆర్‌ఎస్ పట్టణ కార్యదర్శి గయాస్, జమాతేస్లామి, బాధ్యులు యూసుఫ్ జిలాని, అబ్దుల్ ఖాదర్, వాజిద్, జానీ, నజీర్, అయాజ్‌సాధి, నాహిద్, ముజీబ్, అరీఫ్‌అలీ, టీచర్లు హఫీజ్, మక్బూల్, రిజ్వాన్, కానిస్టేబుల్ యూనస్, అసిఫ్‌అలీ, కరీం, అబ్బాస్, ఖాజా, జైద్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఅర్ శతజయంతి వేడుకలు

**మిర్యాలగూడ క్రైం, మే 28 ప్రభాతవార్త**

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, కళా ప్రపూర్ణ డాక్టర్ నందమూరి తారక రామారావు శతజయంతి కార్యక్రమంలో మాజీ జడ్‌పి చైర్మన్ సిడి రవికుమార్, టిడిపి రాష్ట్రకార్యదర్శి సత్యం, జిల్లా కార్యదర్శి జడ రాములుయాదవ్, మైనార్టీసెల్ అధ్యక్షుడు జానిమియా, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు ముక్కెర అంజిబాబుయాదవ్, తెలుగు రైతు రాష్ట్ర నాయకులు బొంగరాల మట్టయ్య, సైదానాయక్, మదర్ తదితరులు పాల్గొని ఎన్‌టిఅర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ ఎదుట ఉన్న ఎన్‌టిఅర్ విగ్రహానికి మిర్యాలగూడ మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), బిఅర్‌ఎస్ జిల్లా నాయకులు పూనాటి లక్ష్మినారాయణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అర్టీసి కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రామావతారంతో పాటు తిరందాసు విష్ణు, రాములుగౌడ్, సుదర్శన్, రామలింగయ్యయాదవ్, జాని, చలపతిరావు, వెంకటేశ్వర్లు, ఏళ్ల రామారావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణ



టిడిపి కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో ఎన్‌టిఅర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ ఎదుట ఎన్‌టిఅర్‌ఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు నసీరోద్దీన్‌బాబా, మండల కన్వీనర్ చిలకల వెంకన్నయాదవ్, రాష్ట్ర దళిత అధికారప్రతినిధి నూకపంగ కాశయ్య, గంధం శ్రీనివాస్, మచ్చ సైదులు, రావిరాల నాగేందర్, నగేష్, అనంతరాములు, శంకర్‌రావు, పగిడిపాటి రాంరెడ్డి, మహిళా నాయకురాలు వరలక్ష్మి, ఎస్‌టిసెల్ నాయకులు రమేష్‌నాయక్, లింగానాయక్, నవీన్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్లీనరి సమావేశాలను విజయవంతం చేయాలి: ఎంసిపిఐ(యూ)

**మిర్యాలగూడ రూరల్, మే 28 ప్రభాతవార్త**




జూన్ 4,5,6 తేదీల్లో పోరాటాల పురిటిగడ్డ.. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో నిర్వహించతల పెట్టిన ఎంసిపిఐయూ తెలంగాణ రాష్ట్ర ప్లీనరి సమావేశాలను విజయవంతం చేయాలని అదివారం మిర్యాలగూడల మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యూ)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, ఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి సైదమ్మ, ఎంసిపిఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి గోపి, ఎంసిపిఐ(యూ) పోతుగంటి కాశి, రామాంజి జ్యోతిలు మాట్లాడుతూ గల్లీ నుండి ఢిల్లీ వరకు దోపిడి అవినీతి ప్రజావ్యతిరేక శక్తులను గడగడలాడించిన విప్లవ పోరాట పురిటిగడ్డ నర్సంపేటలో ఎంసిపిఐ(యూ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లాలునాయక్, అమని, సుకన్య, మౌనిక, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తబావి గ్రామంలో బోరు, మోటారు వేయించిన ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, మే 28 ప్రభాతవార్త**





కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామంలో గత కొన్ని నెలలుగా నీటి ఎద్దడి ఏర్పడి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పక్కనే ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద నీటి సౌకర్యం లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇట్టి విషయాన్ని కొండ మల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డికి ఎంపిటిసి రమావత్ రాణిరాజు నాయక్, డా.ఏరుకొండ రాము తెలపడంతో వెంటనే స్పందించిన ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఆదివారం కొత్త బావి గ్రామంలో సొంత డబ్బులతో బోరు వేయించి మోటారు ఇప్పించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సాధక బాధకాలను తెలుసుకున్నారు. అనంతరం పిల్లలకు మామిడి పండ్లు పంపిణీ చేశారు. వేసవిలో నీటి సమస్యతీర్చిన ఎంపిపి దంపతులను గ్రామ ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో ఎంపిటిసి రమావత్ రాణి రాజు నాయక్, జగన్ నాయక్, మాజీ ఎంపిటిసి పిల్లి రామస్వామి, డాక్టర్ ఏడుకొండ రాము, ఏకుల సురేష్, మంగ్యనాయక్, మహేందర్, కార్తీక్, పిల్లి కృష్ణ, దాసరి మల్లయ్య, జాల సత్తయ్య, మార్గం శ్రీను, పిల్లి వెంకటయ్య, పిల్లి శ్రీను, పల్లి విష్ణు, రామలింగం, జాల మహేష్, కనకయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మెంట అవిలయ్య మృతదేహాన్ని సందర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన వస్తాద్



*మోత్కూరు ప్రభాతవార్త:*

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన మెంట అవిలయ్య అకాల మృతికి చింతిస్తూ ఘన నివాళి అర్పించారు. అవిలయ్య కుమారులు, కుటుంబ సభ్యులకు దళిత రత్న అవార్డు గ్రహీత కడమంచి వస్తాద్ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వస్తాద్ మాట్లాడుతూ.. ప్రాంత దళిత జాతి సంక్షేమం కొరకు, ఆర్థిక ఎదుగుదల విషయంలో ఎల్లపుడూ అండగా ఉంటానని, ఇలాంటి విపత్కర పరిస్థితిలో కుటుంబ సభ్యులను కోల్పోయి ఆపదలో ఉన్న దళితలకు వెన్నంటి ఉండి, చైతనైన సహాయం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు గోపల్దాస్ బిక్షం, చిప్పలపెల్లి గోవర్ధన్, మెంట యాదగిరి, మెంట పక్కిరు, రుద్రపల్లి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న హరిశంకర్‌గౌడ్

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*



మొదుబావిగూడెం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్. అంనతరం కంఠమహేశ్వర విగ్రహ ప్రతిష్టపన కొరకు రూ.20వేలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేసిన హరిశంకర్ గౌడ్. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బబ్బూరి మాధవి రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, బీజేపీ సీనియర్ నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, మాజీ సర్పంచ్ బబ్బూరి రాములు గౌడ్, బిజెపి నాయకులు దయ్యాల కుమార స్వామి, బబూబ్రు వీరస్వామి గౌడ్, నాతి కృష్ణ, రాగిటి మత్స్యగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఎన్నిక

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షులుగా దూపటి అశోక్, ఉపాధ్యక్షులుగా ఆలకుంట్ల లింగయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అహర్నిషలు పనిచేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీతోనే సకల జనులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ బైరెడ్డి సోమిరెడ్డి, మెరుగు సోమన్న, చిలుకల శ్రీశైలం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి మైనార్టీ సెల్ చైర్మెన్ హఫీజ్, గుండెపురి ఎంపిటిసి జమ్మిలాల్, సర్పంచ్‌లు రామోజీ, ప్రేమ్‌ప్రసాద్, వెలిశాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లంల మల్లేష్, కడారి మల్లేష్, వంశీ, చందు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*



మేడే కానుకగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు అదనంగా రూ.1000 జీతం పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్‌కెవి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో ఆదివారం సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు దూపటి బక్కయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మేడే కానుకగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు రూ.1000 జీతం పెంచడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పుడు మా జీతం రూ.8500 వచ్చే నెల నుండి రూ.9500 ఇస్తున్న సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు గ్రామపంచాయతీ కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం గాని, ఏ నాయకుడు గాని ఇంత మంచి ఆలోచన చేయలేదని ఎమ్మెల్యే కిషోర్ ఆయా సందర్భాలకు అనుగుణంగా ఆపద్కాలంలో ఆదుకోని తన వంతు సహాయ సహకారాలు అందించే గొప్ప మనసున్న, విజన్ ఉన్న నాయకుడని అన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు చేయకుండానే జీతాలు పెంచడం సంతోషంగా ఉందన్నారు. మా శ్రమను గుర్తించిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. అనంతరం సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ నెల 31న తిరుమలగిరి మండలంలో జరిగే గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల నాగయ్య, శోభ, రవిందర్, మహేష్, రమేష్, సోమయ్య, రాజేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యేంలో భువనగిరి పట్టణంలోని ఆర్కే హస్పిటల్ వారు నిర్వహించు పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ రమావత్ మంజుల మహేందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మండలంలో తండా వాసులు అధికంగా ఉన్నందువలన ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల తండావాసులకు సద్వినియోగ పడుతుందని అన్నారు. వైద్య శిబిరం నిర్వహించిన పట్ల తండావాసులకు సద్వినియోగ పడుతుందని అన్నారు. వైద్య శిబిరం నిర్వహించిన ఆర్కే హస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ



కార్యక్రమంలో డాక్టర్ రాజకుమార్, డాక్టర్ అశ్లేష, అడ్వకేట్ సిద్ది రాములు, వార్డు సభ్యులు దిరావత్ నరేష్, పాన్గోత్ బుల్లి, గ్రామస్తులు పానుగోతి హీరా లాల్, దిరావత్ పట్టు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*నూతనకల్ 28 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన అలనాటి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండల పరిధిలోని గుండ్ల సింగారంలోరి ఐఎల్ఆర్ ఫంక్షన్‌హాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోని ఒకరికొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. డిజె పాటలకు నృత్యం చేస్తూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భీమిడి సుభాష్‌రెడ్డి, ఇమ్మారెడ్డి దయాకర్‌రెడ్డి, పొన్నం మురళి, షాహిన సుల్తానా, చామకూరి శ్రీధర్, బొడ్డుపల్లి ముత్తయ్య, మాణిక్యం, కొల్లు శంకర్‌రెడ్డి, కవిత, విజయలక్ష్మి, అశోక్, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చెవిటి వెంకన్న యాదవ్‌కు సన్మానం

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*



రెండోసారి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన చెవిటి వెంకన్న యాదవ్‌ను ఎన్ఎస్‌యుఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఆదివారం శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న ఎన్ఎస్‌యుఐ యువతకు అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తున్న చెవిటి వెంకన్న యాదవ్‌కు రెండోసారి అధ్యక్ష పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఎన్ఎస్‌యుఐ యువతకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతం, పిసిసి నియోజకవర్గ వ్యవహారాల ఇన్‌చార్జి బాల లక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.నరేష్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు హఫీజ్, గుండెపురి ఎంపిటిసి జమ్మిలాల్, మండల నాయకులు దానియల్, పేరాల వీరేష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో గ్రామ బిజెపి అధ్యక్షులు వేల్పుల బంగారాజు అధ్యక్షతన బిజెపి కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజరవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి బూత్ అధ్యక్షుల నుంచి మండల పార్టీ అధ్యక్షుల వరకు అందరూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటి వలన కలిగే లాభాల గురించి ఇంటింటికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాల్టీ అధ్యక్షులు హనుమంతు యాదవ్, వేముల రమేష్, వంగరి అంజయ్య, కుమార్, వెంకటయ్య, శర్వయ్య, వెంకన్న, రవి, శ్రీనివాస్, మల్లయ్య, నాగరాజు, సోమయ్య, సైదులు పాల్గొన్నారు.

## 30వ తేదీన అన్నదాతకు అవగాహన సదస్సు

*హాలియా, ప్రభాతవార్త. మే 28:*

ఈనెల 30వ తేదీన హాలియాలోని కొత్తపల్లి రైతు వేదికలో ఏకే పౌండేషన్ అధన్వర్యంలోఓ అగ్రికల్చర్ రిసెర్చ్ సెంటర్‌లో పని చేస్తున్న ప్రముఖ సీనియర్ శాస్త్రవేత్తలచే అన్నదాతకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ అదివార ఒక ప్రటకలనో తెలిపారు. ఈసదస్సులో వరి రకాలు, వరి, పత్తి విత్తనాల కొనుగోలులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిమ్మ, బత్తాయి తోటలలో మేలయిన యజమాన్య పద్దతులు, నేలల సంరక్షణ, వరి , పత్తిలో పురుగులు, తెగుళ్ల, చీడ పీడల యజమాన్య పద్దతలు తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


# సీసీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్

మునగాల, మే 28 ప్రభాతవార్త




మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన వికారాబాద్ జిల్లా ఎస్పీ ్ర నంద్యాల కోటిరెడ్డి సహకారంతో మండలంలోని ముకుందాపురం, మాధవరం గ్రామాల్లో రూ. 3 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 22 సీసీ కెమెరాలను ఆదివారం జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ముకుందాపురంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మాధవరంలో ప్రధాన కూడళ్లలో, జాతీయ రహదారి క్రాసింగ్‌ల వద్ద 10 సీసీ కెమెరాలను, ముకుందాపురంలో 11 కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి మాట్లాడుతూ మాధవరం, ముకుందాపురం గ్రామాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సీసీ కెమెరాలతో నేరాలు, ప్రమాదాలు నియంత్రించలేమని, జరిగిన సంఘటన, పరిస్థితులను తెలుసుకోవచ్చని తెలిపారు. గ్రామస్తులు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మాధవరం, ముకుందాపురం గ్రామాల్లో తరుచుగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున నివారణ చర్యలు చేపట్టాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రమాదాల నివారణకు సీసీ కెమెరాలు అడ్డుకట్ట వేస్తాయన్నారు. గ్రామాల్లో అభివృద్ధికి కోటిరెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సర్పంచ్ పందిరి కళావతి నాగిరెడ్డి, ఎంపిటిసి నూకమళ్ల ఇందిర రామకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి చైర్మన్ గుత్తాను కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ వినయ్‌క్రిష్ణారెడ్డి, ఎస్.పి. అపూర్వరావులు ఆదివారం నల్గొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను అవిష్కరించాలని ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్‌రెడ్డిగారిని జిల్లా కలెక్టర్ ఆహ్వానించారు. ఈసందర్భంగా దశాబ్ది ఉత్సవాలను ఎలా నిర్వహించాలి అనే విషయంపై కాసేపు చర్చించారు. దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఘనంగా నిర్వహించాలని, ఉత్సవాలను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు, అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సుఖేందర్‌రెడ్డి సూచించారు. ఈసందర్భంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యి పదవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తెలంగాణ సర్కారు దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి పాలనదక్షతతో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన తరువాత అద్భుతంగా అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు భారతదేశానికి ఆదర్శంగా నిలిచాయని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో సి.పి.ఓ బాలశౌరి, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, డిఈఓ భిక్షపతి, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చారు... సౌకర్యాలు మరిచారు

**నడిగూడెం, మే 28 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథక లక్ష్యం నెరవేరడం లేదు. ఒక్కొక్క గ్రామంలో 40 మందికి మాత్రమే మొదటి విడతగా ఇళ్లు నిర్మించారు. పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇళ్లు పొందిన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామంలో 40 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సౌకర్యాలు కల్పించకపోవడంతో గత మూడు మాసాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగు నీరు, విద్యుత్, అంతర్గత సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం. మరుగుదొడ్ల నిర్మాణం సక్రమంగా లేకపోవడంతో బహిర్భూమికి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దోమల బెడద తీవ్రంగా ఉంది. తాగు నీటి సౌకర్యం లేకపోవడంతో పల్లె ప్రకృతి వనం సమీపంలో ఉన్న బోరు వద్ద నుండి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కొందరు స్వంత ఖర్చులతో విద్యుత్ తీగలను కొనుగోలు చేసుకుని విద్యుత్ సౌకర్యాన్ని కల్పించుకున్నారు. మరి కొందరు అంధకారంలోనే ఉంటున్నారు. రాత్రి వేళల్లో దోమల బెడదతో జ్వరాల బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంది. మురుగు నీరు అక్కడే నిల్వ ఉండడంతో దోమల బెడద రోజు రోజుకు తీవ్రమవుతుంది. అధికారులు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించారే తప్ప సౌకర్యాలు కల్పించకుండానే పంపిణీ చేయడంతో లబ్ధిదారులు నానా అవస్థలు పడుతున్నారు. సౌకర్యాలు కల్పించాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని వారంటున్నారు.



సౌకర్యాలకు నోచని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

# ఇంటి పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నోముల భగత్

**నాగార్జునసాగర్ మే 28 ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ పట్టణంలో "మన వార్డుకు మన ఎమ్మెల్యే" కార్యక్రమంలో ఎమ్మెల్యే నోముల భగత్ భగత్ ఆదివారం పాల్గొని సాగర్ పట్టణ వాపులకు పట్టాల పంపిణీ చేశారు. 58,59 జీవో ప్రకారం 1800 పట్టాలకు గాను మొదటి విడతగా 558 ఇండ్ల పట్టాలను ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు ఎమ్మెల్యే నోముల భగత్ పంపిణీ చేసినారు. ఈ సందర్భంగ ఆఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే చీకట్లు అల్లుకుంటాయి పాలన సాధ్యం కాదు అని ఎద్దేవ చేసిన వారికి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. గతంలో నాగరార్జున సాగర్ లో గ్రామ పంచాయితీ కూడా లేకుండా పోయింది, ఇప్పుడు నందికొండ మున్సిపాలిటీ ఏర్పాటు చేశాము. 40 సంవత్సరాల నుండి ఇంట్లో నివసిస్తున్న సొంత ఇల్లు అని చెప్పుకునే స్థితి లేదు, ఇప్పుడు గౌరవ ముఖ్యమంమత్రి కేసీఆర్ చొరవతో సొంత ఇంటి కల నేరవేరింది. నందికొండ మున్సిపాలిటీకి స్పెషల్ జీవో తీసుకొచ్చి నందికొండ మున్సిపాలిటీలో ఉన్న ఇండ్లను రిజిస్ట్రేషన్ చేయించాం. సాగర్ ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇచ్చినందుకు సీఎం కేసీఆర్ గారికి కృతజ్ఞతగా ఉంటామని సాగర్ పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజి ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి, జడ్పీటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, మార్కెట్ చైర్మన్ జవాజి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ మంద రఘువీర్ బిన్నీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొదుకూరి రాంబాబు, కైన్సిలర్ మంగతా నాయక్, ఎమ్మార్వో సైదులు, టౌన్ అధ్యక్షుడు సతీష్, టౌన్ ప్రధాన కారర్దయర్శి భూషరాజుల కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు బషీర్, వార్డు అధ్యక్షుడు కండేల వెంకటేశ్వర్లు, కట్టెబోయిన చంద్రయ్య యాదవ్, ఊర శ్రీనివాస్, కారంపూడి విష్ణుమూర్తి, బండి చెన్నకేశవులు, చంద్రమౌళి నాయక్ నాయకులు హర్షద్, హర్ష, సాయు, హాజీ, మహిళా నాయకురాళ్ళు జీనకి రెడ్డి, విజయ, మహేశ్, మల్లికార్జున్, మాత్రు, అర్జున్, బహుదూర్, నిరంజన్ గౌడ్, మసీదు రాము, గజ్జల కొండల్, కోట్ల సైదులు తదితర నాయకులు పాల్గొన్నారు.



# దశాబ్ది ఉత్సవాలు అవసరమా?

## ఉత్సవ ఖర్చులపై ఎంపి కోమటిరెడ్డి మండిపాటు




**నల్లగొండ టౌన్, మే 28 ప్రభాతవార్త :** రైతాంగం, నిరుద్యోగులతో పాటు వివిధ వర్గాల ప్రజలు కష్టాలలో ఉన్న సమయంలో ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు చేయడం అవసరమా అని మాజీ మంత్రి, భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఆదివారం నల్లగొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎండల్లో, వానల్లో, ఐకెపి కేంద్రాల్లో రాత్రి పగలు ఉంటున్న రైతులను అడిగితే దశాబ్ది ఉత్సవాలు అవసరమో కాదో చెబుతారన్నారు. కరీంనగర్‌లో రైతు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన ్యం రాశిపై పడుకుంటే ట్రాక్టర్ ఎక్కి చనిపోయాడన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులు అనేక వ్యయప్రయాసలతో గ్రూప్ పరీక్షలకు సిద్ధమైతే పేపర్ల లీకేజితో వారి భవిష్యత్ గందరగోళంలో పడేశారన్నారు. ఉపాధ్యాయ రిక్రూట్‌మెంట్ తొమ్మిదేళ్ల నుండి లేదన్నారు. నిరుద్యోగులను అడిగితే దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వం లేని పోని హంగామాకు సిద్ధపడిందన్నారు. ప్రభుత్వం ఎన్ని జిమ్మికు ్కలు, మోసపూరిత ప్రకటనలు చేసినా ఈ దఫా వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదన్నారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలను కాంగ్రెస్ గెలిచి తీరుతుందన్నారు.

# అన్నదమ్ముల మధ్య వైరం..మిర్చి తోట ధ్వంసం

నాగారం 28 ప్రభాతవార్త

అన్నదమ్ముల మధ్య వైరం మిర్చి తోట ధ్వంసానికి కారణమైన సంఘటన నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట శివారులో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వర్ధమానుకోట గ్రామానికి చెందిన పాక సురేష్ వ్యవసాయ తన భూమిలో మిర్చి సాగు చేస్తున్నాడు. మిర్చి ఏరివేత చివరి దశలో ఉండగా మనస్పర్ధల కారణంగా తన సోదరులైన పాక గణేష్, పాక నరేష్ ఉద్దేశపూర్వకంగా ట్రాక్టర్‌తో దున్ని ధ్వంసం చేసి నష్టం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మిర్చి తోట ధ్వంసం చేసిన వారిపై చట్టపర్భమైన చర్యలు తీసుకోని నాకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

